



www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్ ఎంపిక

కేంద్రమంత్రి నుంచి అవార్డు స్వీకరణ




శుక్రవారం 18 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 113 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# కేసీఆర్ కుటుంబానికి కడుపునిండా విషమే

**-ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా**
**-కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా**
**-పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా**
**-తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా**
**-కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి**
**-అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది**
**-సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి**
**-తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు**
**-విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు**
**-ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ,జూలై17:**
కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలదు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో

## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి

**ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు**
**రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుకు త్వరగా అనుమతులు**
**కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సిఎం రేవంత్**



**న్యూఢిల్లీ,జూలై17(ఆర్ఎన్ఎ):**
తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు–, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య

## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

పసలేని వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు
అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి
టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ

**హైదరాబాద్,జూలై17:**
హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు



## హెచ్‌సీఏ అక్రమాలపై ఈడీ ఫోకస్

### ఐదుగురిపై కేసులు నమోదు

**హైదరాబాద్,జూలై17:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన ఆర్థిక అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. ఈ కేసులో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవిత యాదవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల కింద నమోదైంది. గతంలో హెచ్‌సిఎకు సంబంధించి నమోదైన రెండు కేసులను కలిపి ఈడీ కొత్త కేసును రిజిస్టర్ చేసింది. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు– ఈడీ అనుమానిస్తోంది. ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు. సీఐడీ విచారణ పూర్తయిన వెంటనే ఈడీ వారిని
తమ కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. హెచ్‌సిఎలో జరిగిన ఆర్థిక అక్రమాలు, నకిలీ పత్రాల సృష్టి, ఐపీఎల్ టికెట్ల అక్రమ విక్రయాలు, ఆటగాళ్ల ఎంపికలో అవకతవకలు వంటి ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి నకిలీ పత్రాలను ఉపయోగించారని, శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌ను అక్రమంగా ఏర్పాటు– చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ






## తిరుమలలో చిరుతల సంచారం

భయాందోళనలో శ్రీవారి భక్తులు



## హెచ్‌సీఏ అక్రమాల వెనక కేటీఆర్, కవిత

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ



## కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు



# కేసీఆర్ కుటుంబానికి కడుపునిండా విషమే

కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు

34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

## కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో

# క్లీన్ ఎనర్జీ

న్యూఢిల్లీ,జూలై17: భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ- గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్ లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ- శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరపున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్ లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు- చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టు-బడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

# బలూచి లిబరేషన్ దాడులు

## వరుస ఘటనలతో పాక్ సైన్యం ఉక్కిరిబిక్కిరి

## రెండ్రోజుల్లో 27మంది సైనికుల హతం

ఇస్లామాబాద్,జూలై17:
బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు. వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు-చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు- బీఎల్‌ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు- చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్లు- వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. ఈ క్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్‌ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు- బీఎల్‌ఏ చెబుతోంది. ఈ క్రమంలో 133 వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు- ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి.



## మీ కండక్టర్ ప్రాజెక్టులకు

# త్వరగా అనుమతి

అనుసంధానత పెరగడంతో పాటు- హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు- పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతోపాటు- కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు- చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు-), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు-), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు-), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2,184 కోట్లు-) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు- ఐటీ- మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామ సహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని సీఎం అభిప్రాయపడ్డారు.

# హెచ్‌సీఏ అక్రమాల వెనక కేటీఆర్, కవిత

హైదరాబాద్,జూలై17: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు- హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

## హెచ్‌సీఏ అక్రమాలపై ఈడీ ఫోకస్

ఈ కేసులో జోక్యం చేసుకుంది. సీఐడీ ఇప్పటికే నిందితులను ఆరు రోజుల కస్టడీలోకి తీసుకుని విచారణ జరుపుతోంది. ఈ విచారణలో రూ.170 కోట్ల ఆర్థిక కుంభకోణం, ఐపీఎల్ 2025 సీజన్‌లో టికెట్ బ్లాక్‌మెయిల్, నిధుల దుర్వినియోగం వంటి కీలక విషయాలు బయటపడ్డాయి. ఈడీ ఈ విషయాలను మరింత లోతుగా పరిశీలించి, నిధుల గురించి పూర్తి వివరాలను సేకరించేందుకు ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలను అందజేయాలని సీఐడీని కోరింది. 2019 నుంచి 2022 వరకు జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని సీఐడీ, ఈడీని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కోరింది. ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. ఈడీ ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ, నిందితుల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ దర్యాప్తు ఫలితాలు ఐఈఆలో దీర్ఘకాలంగా జరుగుతున్న అవినీతిని బయటపెట్టే అవకాశం ఉంది.

# తిరుమలలో చిరుతల సంచారం

తిరుమల,జూలై17: గత కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులులు సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గత కొంతకాలంగా పలు ప్రాంతాల్లో చిరుత పులులు నడకదారులకు దగ్గరలోనే కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్‌కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు- చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు-
కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది. రోడ్డుపక్కనే ఉన్న చిరుత పులిని చూసిన భక్తులంతా భయంతో పరుగులు పెట్టారు. పలువురు భక్తులు తమ సెల్‌ఫోన్లలో చిరుత పులిని వీడియో తీశారు. పలువురు భక్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు అక్కడికి చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుత సంచారం అక్కడ ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయినట్లు- తెలుస్తున్నది. చిరుత సంచారం నేపథ్యంలో నడకదారి భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి చిరుతను బంధించాలని కోరుతున్నారు. చిరుతలు అటవీ ప్రాంతం నుంచి బయటకు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు టీటీడీ అధికారులను కోరుతున్నారు.

## స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్ ఎంపిక

న్యూఢిల్లీ,జూలై17: తెలంగాణలోనే స్వచ్ఛ షహర్ గా హైదరాబాద్ ఎంపికయ్యింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ లోనీ విజ్ఞాన్ భవన్ లో గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డా కె ఇలాంబరితి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు స్వీకరించారు.

## సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

### ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు

హైదరాబాద్,జూలై17 డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.



# అర్జీ .1 లో ఘనంగా "వన మహోత్సవం" కార్యక్రమం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి రామగుండం -1 ఏరియా ఆధ్వర్యంలో ఈరోజు అర్జీ.1 జీడీకే ఓసి 5 నందు ఓబీ డంప్ పైన "వన మహోత్సవ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మరియు అర్జీ.1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ హాజరై పర్యావరణ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు.

ముఖ్య అతిథి రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా రామగుండం ఏరియా - 1 సింగరేణి ఆధ్వర్యంలో ఈ వర్షాకాలంలోగా మొత్తం 4 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు.ఈ రోజు జీడీకే ఓసి 5 ఓబీ డంప్ పైన 1000 మొక్కలను సామూహికంగా నాటటం జరిగింది. ఈ సంవత్సరం జీడీకే ఓసి 5 నందు ఓబీ డంప్ పైన సుమారు 110 హెక్టార్లలో మొత్తం 1,60,000 మొక్కలను నాటుటకు ఏర్పాట్లు చేయటం జరిగింది. ఇట్టి మొక్కలు నాటడం వలన అధిక ఉష్ణోగ్రతలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని తెలిపారు. రామగుండం ప్రాంతం సింగరేణి, ఎన్.టి.పి .సి, ఆర్.ఎఫ్.సి.ఎల్, సిమెంట్ కార్మాగారం లాంటి పరిశ్రమలతో కూడుకున్నదని, ఆ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం నుండి రక్షణగా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని తెలిపారు. గోదావరిఖని నగర అభివృద్ధి కోసం సింగరేణి అనుభందంగా అనేక అభివృద్ధి పనులను చేపట్టామని రానున్న రోజులలో గోదావరిఖని పట్టణాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసామని, రామగుండం ప్రాంతాన్ని పచ్చదనం పెంపొందించే మంచి వాతావరణాన్ని ఏర్పడే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

సింగరేణి వ్యాప్తంగా ప్రతి అడుగు పచ్చదనం గా ఎక్కడ లేని విధంగా విరివిగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సింగరేణి సంస్థ చైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం (ఐ.ఆర్.ఎస్) కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బయట ప్రాంతాల కన్నా సింగరేణి ఏరియాలలో ఉష్ణోగ్రత తక్కువగా నమోదు అవుతున్నదని ఇందుకు కారణం సింగరేణి ప్రాంతాలలో సింగరేణి ద్వారా విరివిగా మొక్కలను నాటటం వలన వాతావరణంలో వేడి తగ్గుతుందని అన్నారు.




ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, దీటి బాలరాజు, పాలసాని శ్రీనివాస్, పెద్దెల్లి తేజస్విని నాయకులు ప్రకాష్, కొలిపాక సుజాత, పాతిపెల్లి ఎల్లయ్య మరియు అధికారులు యస్.ఓ.టు జియం ఆంజనేయ ప్రసాద్, సిఎంఒఎ ప్రతినిధి మేడ్లైష్, ఎ.ఐ.టి.యుసి నాయకులు మధన మహేష్, ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, డిజియం ఫారెస్ట్ బానోతు కర్ర, డి.జిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వర ప్రసాద్, ఏరియా ఇంజనీరు పి.రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పోనోగోటి శ్రీనివాస్, వేణు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నయ్య పెద్దయ్య దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేసిన పెఠిక కులస్తులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జులై 17 అక్షరం న్యూస్:**

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని బగుళ్ళ కోనేరు దేవస్థానం వద్ద నూతనంగా వెలిసిన పెఠిక కుల దైవం చిన్నయ్య- పెద్దయ్య దేవుళ్ళని గురువారం గ్రామంలోని పెఠిక కులస్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పెఠిక కులస్తులు ఈ చిన్నయ్య పెద్దయ్య దైవాలను తమకుల పెద్దగా భావించి పూజిస్తారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెఠిక కులాస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిటి రోడ్డుపై కేజీవీల్ ట్రాక్టర్లు నడపరాదు :రవాణా శాఖ అధికారి శ్రీనివాస్



**మద్నూర్ /జులై 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ (అసిస్టెంట్ మోటార్ వెకిల్ ) ఇన్స్పెక్టర్ జుక్కల్ నియోజక వర్గం లో ఆయా రోడ్డు మార్గాలలో ట్రాక్టర్లను తనిఖీ చేశారు. బిటి రోడ్డు పై కేజీవీల్ ట్రాక్టర్ తీసుకోవెళ్తున్న రైతుకు అవగాన కల్పించి ట్రాక్టర్ పై చాలాన్ వేయడం జరిగింది. ట్రాక్టర్ల యొక్క పత్రాలు, రోడ్డు ట్యాక్స్, ఇన్సూరెన్స్, డ్రైవర్ల యొక్క లైసెన్సులు పర్శీలించారు. రైతన్నలు వ్యవసాయ భూమి కోసం తమ యొక్క వ్యవసాయ ట్రాక్టర్లను ఉపయోగించాలని కోరారు. కేజీవీల్ ట్రాక్టర్ల ద్వారా బిటి రోడ్డు ధ్వంసం కావడం, వాహనా దారులకు రోడ్డు ఇబ్బందిగా మారుతుందని తెలిపారు. రోడ్లను సంరక్షించే బాధ్యత గా భావించి కేజీవీల్ రోడ్ల పైన నడపకుండా చూసుకోవాలని కోరారు. వ్యవసాయ ట్రాక్టర్ ను కమర్శియల్ గా వాడ రాదని తెలిపారు. రోడ్డు పనులకు కామర్శియల్ ట్రాక్టర్లను వాడాలని కోరారు. డ్రైవర్లు మద్యపానం సేవించి ట్రాక్టర్లు నడపరాదని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు మేజర్లు లేని వారు ట్రాక్టర్లు నడిపిన తక్షణమే వారి పై చట్టరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ముగిసిన కళాశాల విద్యార్థి కౌన్సిల్ ఎన్నికలు.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బుర్గంపాడు మండలం/అక్షరం న్యూస్/జులై 17:**

బూర్గం పహాడ్ మండలం కృష్ణసాగర్ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో గురువారం కళాశాల కౌన్సిల్ ఎన్నికలు ప్రిన్సిపల్ యం. దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్నికల తేదీని 15.7.2025 న ప్రకటించబడిందని, నామినేషన్లను 16.7.2025 వరకు స్వీకరించబడ్డాయని, ఎన్నికలలో నిలబడే కళాశాల విద్యార్థి అభ్యర్థులు 16.7.2025 తేదీ వరకు తమ ప్రచారాలు నిర్వహించారన్నారు. స్క్రూటినీ, అర్హత, అర్హులైన అభ్యర్థుల జాబితాను 16.7.2025 తేదీన పోటీలలో పాల్గొన్న అర్హులైన వ్యక్తుల జాబితాను నోటీసు బోర్డులో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 17.7.2025 తేదీన మొబైల్ ఈ వి యం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) ద్వారా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించామని, మొత్తం 140 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.

ఎన్నికైన అభ్యర్థుల వివరాలను ఆయన ప్రకటించారు.

1. కళాశాల విద్యార్థి నాయకుడిగా (సి పి ఎల్) పేనక రామ్ చరణ్, (సి ఇ సి, రెండవ సంవత్సరం)
2. డిప్యూటీ సి పి ఎల్ గా ఎస్. సాయి కార్తీక్ (బైపీసీ మొదటి సంవత్సరం)
3. ఫుడ్ లీడర్ గా ఈసం అభినయ్ (సీఈసీ రెండవ సంవత్సరం)
4. సెకండ్ లీడర్ గా కె. తరుణ్ (సిఇసి మొదటి సంవత్సరం)
5. కల్చర్ లీడర్ గా కె. శశాంక్ (బైపీసీ రెండవ సంవత్సరం)
6. స్పోర్ట్స్ లీడర్ గా బొర్ర శ్యామ్ ప్రసాద్ (బైపీసీ రెండవ సంవత్సరం)
7. సెకండ్ స్పోర్ట్స్ లీడర్ గా పి. వరుణ్ తేజ (హెచ్ ఈ సి రెండవ సంవత్సరం)
8. లిటరరీ లీడర్ గా ఎస్ సోమశేఖర్ (బైపిసి రెండవ సంవత్సరం)
9. క్లీన్ %c% గ్రీన్ లీడర్ (పరిసరాల పరిశుభ్రత) వర్మ జంపన్న (సిఇసి రెండవ సంవత్సరం)

గా కళాశాల కౌన్సిల్ విద్యార్థుల ఎంపిక జరిగిందని ఆయన అన్నారు. ఎంపికైన అభ్యర్థులు తాము పోటీ చేసి గెలుపొందిన పదవులకు న్యాయం చేయాలని, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల సోదర భావం కలిగి ఉండాలని, తల్లిదండ్రులను వదిలి దూరంగా ఉండటమే కాకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్నికల్లో గెలుపొందిన కళాశాల కౌన్సిల్ నాయకులు తమ పదవులను అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా నిర్వర్తించి బాగా చదువుకుంటూ, ఆటలలో ప్రావీణ్యం సంపాదించాలని, మంచి భోజనం, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంటూ కళాశాలలో పరిశుభ్రత పాటిస్తూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, చదువులు చెప్పే గురువుల వద్ద గౌరవంగా మెసులుకొని బాగా చదువుకొని కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. ఎన్నికల నిర్వహణ, ఓటు హక్కు తదనంతర బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం...

**తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లాడ మండలంలో వైద్య శిబిరాలు..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జులై 17 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని గ్రామాలలో ఆరోగ్య శిబిరంలు వైద్య అధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా హాజరైన ప్రజలకు ఈ వర్షాకాలంలో నీటి నిల్వల వల్ల దోమల యొక్క అభివృద్ధి పెరిగి జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి మన ఇంటి పరిసరాలలో పాత టైర్లు ,కుండలు, జాడీలు ,రోళ్ళు,కూలర్లు మొదలైన వాటిలో వర్షం నీరు చేరి దోమలు అభివృద్ధి పెరిగితే జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది కావున మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలిఈ శిబిరాలలో డాక్టర్%o% శ్రీకాంత్ గోపి మహేష్ నిష్మ విజయ్, సూపర్వైజర్ %o% పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీ లక్ష్మీ, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-17(అక్షరం న్యూస్)**

తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. గత సంవత్సర కాలంగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో.. ఎన్నికల కోసం ఆశావాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం మొదట ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తోంది. ఈ మేరకు అధికారులకు అవసరమైన సూచనలు కూడా చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు ఉంటాయని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీసీ రిజర్వేషన్లు కీలక అంశంగా మారాయి. తెలంగాణ కేబినెట్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం అమలు కోసం పక్కదారిగా ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ (జీవో) రూపొందించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది, తద్వారా ఎటువంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా చూస్తోంది. కాగా, తెలంగాణ హైకోర్టు కూడా ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 నెలల్లోపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను 30 రోజుల్లో పూర్తి చేసి, ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి సహకరించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రభుత్వం సమ్మతి తెలిపిన తర్వాత 60 రోజుల్లోపు సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు పూర్తి చేసి, ఫలితాలు ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాల నేపథ్యంలో ఎన్నికల సంఘం తమ కసరత్తును ముమ్మరం చేసింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో సమగ్రమైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఈసీ సూచించింది. అలాగే, రాష్ట్రంలోని జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, పంచాయతీలతో పాటు వార్డుల సంఖ్య ఆధారంగా పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ తాజా ఆదేశాలతో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది





# జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సదానందం అభినందించిన కోడం స్వామి

**ఓదెల/ పెద్దపల్లి జులై 17(అక్షరం న్యూస్)**

సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ తాండ్ర సదానందం కలిసి అభినందించిన కోడం స్వామి ఈ సందర్భంగా కోడం స్వామి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ అభివృద్ధికి సహకరించి ప్రతి కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ పార్టీని బలోపేతం చేయాలని కోరారు



# అభివృద్ధితో పాటు సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయం

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
## స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 17:**
రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజా సంక్రమమే సర్కారు ధ్యేయమని, ఆ దిశగానే కాంగ్రెస్ - ప్రభుత్వం పని చేస్తుందని స్టేషన్ ఘ నాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నిడిగొండ నుండి పతేషాపూర్. ఇబ్రహీంపూర్, మాదారం మీదుగా ఖిలాషాపూర్ రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డుతో పాటు పతేషాపూర్ లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే ఆరోగ్య ఉపకేంద్రం అదనపు భవనానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం శంకుస్థాపన చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా మంజూరయిన బ్యాంకు లింకేజీ రుణాలు, మం డలానికి మంజూరయిన 529 మంది లబ్దిదారులకు కొత్త రేషన్ కారులు, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసం నిరంతరం అంకిత భావంతో పని చేస్తున్నానని. అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని, అందులో దిగులు పడాల్సిన అవసరమే లేదని. త్వరలో కొత్త పెన్షన్లను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు కాలేదని, ప్రజలు బీఆర్ఎస్ ను ప్రతిపక్షానికే పరిమితం చేసినప్పటికీ తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రభుత్వంపై విమర్శలకు పూనుకోవడం వారి దివాళకోరుతనానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, మహిళలు కాంగ్రెస్కు అండగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, డిఎస్ ఓ సరస్వతి, జిల్లా



గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు, జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్, వైద్యాధికారులు కమలహాసన్, అరూరి రేవతి, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, బొనాసి క్రాంతి కుమార్, తహసీల్దార్ పణికిషోర్, బొల్లం
అజయ్, గొట్ల భాస్కర్ రెడ్డి, మహ్మద్ హయత్ అలీ, పర్ష సిద్దేశ్, మహమ్మద్ బాషు మియా, నీలం యువరాజ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

# నారాయణపురం గ్రామం భూ సమస్యను పరిష్కరించాలి.

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కి రైతుల వినతి**

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 17/అక్షరం న్యూస్ :-**
నారాయణపురం గ్రామ భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా గ్రామము 1959 సంవత్సరంలోని జీవో నెంబర్ 2384 ప్రకారం నారాయణపురం గ్రామంలోని 1827 ఎకరాల వ్యవసాయ భూములను 2021 ఫిబ్రవరిలో సిసిఎల్ రెవెన్యూ పట్టా భూములుగా పేర్కొనడం జరిగిందని అనంతరం 2021 జూన్ నెలలో ఆరు రెవిన్యూ టీముల ద్వారా ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగు భూమిగా తేల్చారు. ఈమెరకు 633 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. అనంతరం 2025 ఫిబ్రవరిలో రెవెన్యూ సర్వే బృందాలు మరోసారి క్షేత్రస్థాయిలో ఎంజాయ్మెంట్ సర్వే చేశారు కానీ ఇప్పటివరకు వివరాలు ప్రచురించలేదు. ఎంజాయ్ మెంట్ సర్వేలో లేని భూములు రైతులకు సుమారు 80 ఎకరాలు పట్టాదారు పాస్ పుస్తకాలు రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇవ్వడం జరిగింది వీటిని తక్షణమే రద్దు చేయాలి.టీఎం 33 మాడ్యూల్లో ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం 145 దరఖాస్తులు 2022 నుండి పెండింగ్లో ఉన్నవి ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో నెంబర్ 94 ప్రకారం రైతు పేరు అడవి మరియు తండ్రి పేరు అడవి అనే పదాలను వెంటనే తొలగించి అక్కడ పట్టాదారు పేరు అతని తండ్రి పేరు వచ్చే విధంగా మార్పు చేయాలని ఆదేశాలు ఇచ్చారు అయినను మరికొంతమంది రైతుల పేర్లు అడవి గానే ఉన్నవి ఇప్పటి వరకైనా మా గ్రామ సమస్యను పరిష్కరించి ఎనిమిది ఏండ్లుగా పంట రుణాలు,రుణమాఫీ,రైతుబంధు, రైతు బీమా,తదితరు ప్రభుత్వ పథకాలు అందకుండా సుమారు రూ 15 కోట్ల విలువైన పథకాలను నష్టపోయామని ఆవేదన వెలిబుచ్చారు.తమరి



చొరవతో మా గ్రామానికి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి మాకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ను గ్రామ రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పందుల లక్ష్మీపతి,ఎలిమినేటి రవీందర్, మాజీ ఎంపీటీసీ అన్నారపు యాకయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి,బొబ్బాల వెంకట్ రెడ్డి,బొబ్బాల సంపత్ రెడ్డి, గుగులోత్ నరేష్,మిరియాల నరసింహారెడ్డి,సొంటి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,కొయ్యగూరి కేశవరెడ్డి, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మనపల్లి రత్నమాచారి,కేతిరి రవీందర్ రెడ్డి, పందుల రామచంద్రు, బానోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష !



రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు.
ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక
కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

## బీహార్లో నితీష్ ఉచిత వల

పాట్నా,జూలై17: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ
జనతాదళ్ (ఆర్జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఎద్దేవా చేశారు.



## స్వచ్ఛ సర్వేక్షన్ సెంట్రల్ కమిటీ గ్రామ సందర్శన



**ఓదెల/ పెద్దపల్లి జూలై 17(అక్షరం న్యూస్ ) ఓదెల**
మండలములోని శానగొండ గ్రామంలో గురువారం స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సెంట్రల్ కమిటీ సభ్యులు శాన గొండ గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వచ్చిన సభ్యులకు ఎంపీడీవో జి తిరుపతి, పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం తో గ్రామానికి ఆహ్వానించారు అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామంలోని చెత్త సేకరణ చెట్లను గ్రామపంచాయతీ భవనం స్కూల్ అంగన్వాడి కేంద్రాలను పల్లె దావకాన సోఫిట్స్ మ్యాజిక్ సోఫిట్స్ ఇంటింటికి మరుగుదొడ్లు ఎలా పనిచేస్తున్నాయో సందర్శించారు అదేవిధంగా గ్రామంలో శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలని గ్రామ ప్రతి గ్రామపంచాయతీ శుభ్రత గా పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీఓ ఎండి షబీర్ పాష
సెంట్రల్ కమిటీ సభ్యులు కే జయంత్ రాఘవులు శ్రీమతి రేణుక పంచాయతీ కార్యదర్శి రామచందర్ రెడ్డి ఈసీ శ్వేత తో పాటు తదితరులు పాల్గొన్నారు

## చల్లంగా చూడమ్మా పోచమ్మ తల్లి



**ఓదెల/ పెద్దపల్లి జూలై 17(అక్షరం న్యూస్)**
పిల్లాపాపలను చల్లంగా చూడాలని పోచమ్మ తల్లిని ఘనంగా కొలిచిన కారు ఓనర్ మరియు డ్రైవర్స్ ఓదెల మండల కేంద్రంలో కారు ఓనర్స్, డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కార్ల ర్యాలీ ద్వారా వెళ్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామినీ దర్శించుకుని అనంతరం మదన పోచమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు మార్క శ్రీనివాస్ మాట్లాడుతూ. నిత్యం రోడ్లమీద అనేక సమస్యలపై తిరిగే మాకు ఎప్పుడు అండదండగా ఉండి ఎలాంటి ఆపద రాకుండా కాపాడాలని మమ్ములను మా కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని మొక్కుకోవడం ఆనవైతి అని ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామిని, మదన పోచమ్మ తల్లిని దర్శించుకుంటామని అన్నారు. వర్షాలు కురవాలని పాడిపంటలతో గ్రామాలన్ని పచ్చగా ఉండాలని అదేవిధంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కుకోవడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దసాని కుమార్, కనికిరెడ్డి సురేష్, చింతం స్వామి, రాకేష్, రాజు, రవి, బుడిగే శ్రీకాంత్, రమేష్, గణేష్, అవినాష్, గురప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ ప్రభుత్వ పాఠశాలలో బోనాల ఉత్సవము




**చొప్పదండి/ కరీంనగర్,జులై 17 (అక్షరం న్యూస్)**
చొప్పదండి మండలం లోని ఆర్నకొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పండుగ అయినటువంటి బోనాల ఉత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు చాలా ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు బోనాలు ఎత్తగా విద్యార్థులు పోతరాజులు విన్యాసాలు విద్యార్థులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. పాఠశాల నుంచి గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్దకు బోనాలు తీసుకొని బోనము సమర్పించి పాఠశాలకు తిరిగి వచ్చి అట్టి బోనాన్ని స్వీకరించారు. అంతే కాకుండా ఆషాడ మాసం సందర్భంగా పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటలకు అమ్మాయిలకు మెహేంది కార్యక్రమము సామూహికంగా జరుపుకున్నారు. ఇందులో మహిళా ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల అంతా కోలాహలంగా పండుగ వాతావరణం ఏర్పడింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు, సమూహ పనితత్వము కలిగిస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్,రాజమౌళి,హరిత, ఉమారాణి గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

మెదక్,జూలై17: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మెదక్ లో ఇందిరా మహిళాశక్తి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి విడత నిదిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని.. వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇందిరాగాంధీ స్పూర్తితో మహిళలకు పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన అందరికీ సర్కార్ పథకాలు ఇస్తున్నామని.. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు.
మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, క్యాంటీ-న్లు ఇస్తున్నామని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో బీజేపీ ఎంపీలు కృషి చేయాలని అన్నారు మంత్రి వివేక్. హామీల అమలుపై ప్రతి నెల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలనలో ప్రజల సమస్యలకోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయని. 60 వేల కోట్ల అప్పులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్లకు టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని అన్నారు. ఖజానా మొత్తం ఖాళీ అయిందని.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసిందని మంత్రి వివేక్ అన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ నియోజకవర్గంలో 9 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు మంత్రి వివేక్. ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయని.. ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలని గరీబి హటావో స్కీం తీసుకొచ్చారని.. బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఎంపిరఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండల పంచాయతీ అధికారిగా అబ్దుల్ వాజీద్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల పంచాయితి అధికారి (ఎంపీవో) గా అబ్దుల్ వాజిద్ ఉద్యోగ భాధ్యతలు గురువారం మండల అభివృద్ధి కార్యాలయం లో స్వీకరించారు.వీర్నపల్లి మండలం నుండి బదిలీ పై రావడం తో కార్యాలయ అధికారులు, సిబ్బంది,పుష్ప గుచ్చం అందచేసి సాధారంగా ఆహ్వానించారు. శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శుల విధుల పట్ల వారికీ సహకరించాలని కోరారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 17(అక్షరం న్యూస్ ):-**
కల్వల గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘ సభ్యుడు మరియు పట్టణ ఉపాధ్యక్షులు లింగాల సుదర్శన్ -సతీమణి కీ శే" విజయలక్ష్మి బుధవారం నాడు అకాల మరణం చెందగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు భగవంతుడు ఎల్లవేళలా తోడుండాలని ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం తెలియజేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జంపాల రమేష్, మండల అధ్యక్షులు లింగాల నేతాజీ,కృష్ణమూర్తి,లింగాల నరసయ్య,జంపాల అంజయ్య, రామ్మూర్తి,విక్రం, సుధాకర్, రాము,రాజు, ఉపేందర్,వెంకటేష్,వెంకటేశ్వర్లు,శివ, మరియు సంఘ సభ్యులు,జంపాల లక్ష్మీనారాయణ,లింగాల రమేష్, లింగాల యాకయ్య, నరసయ్య పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కోలేటి దామోదర్



**పెద్దపల్లి రూరల్ జూలై 17 అక్షరం న్యూస్**
బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్టీ తరఫున తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ కలిసి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పోలిటి దామోదర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి సిపిఐ జిల్లా కార్యదర్శిగా తాండ్ర సదానందం...

**పెద్దపల్లి ప్రతినిధి జులై 17 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శిగా మూడవసారి తాండ్ర సదానందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధినాయకత్వం, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను స్వీకరించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన తాండ్ర సదానందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# టి బి ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన




**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-17(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలం తుర్కపల్లి, అవునూర్ గ్రామాలలో క్షయ వ్యాధి అవగాహన పై టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ముస్తాబాద్ మండల వైద్య అధికారిని బత్తుల గీతాంజలి ఆధ్వర్యంలో తూర్క పల్లి ఉప ఆరోగ్య కేంద్రం లో నిర్వహించారు. ఈ సందర్భంగాటి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్, షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు , టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 76 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 16 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 14 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్ రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని తెలిపారు అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి రు 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. గీతాంజలి , టి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్, హెచ్ ఐ వి కౌన్సిలర్ సురేష్, ఎల్ టి ప్రకాష్, టిబి నోడల్ సీ హెచ్. ప్రసాద్,ఎం ఎల్ హెచ్ పి ప్రవళిక, రమ్య, ఏన్ ఎం లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో తెలంగాణ మహిళలకు ప్రతినెల 2,500..?



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-17(అక్షరం న్యూస్)**
తెలంగాణలో ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి కూడా పలు సమావేశాల్లో.. ఎన్నికల్లో తమ పార్టీ సభ్యులను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. అంతే కాకుండా.. పెండింగ్ లో ఉన్న పథకాలను అమలు చేసే దిశగా అధికారులు కూడా కసరత్తు చేస్తున్నారు. దీనిలో భాగంగానే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్థిక భరోసా కింద ఇచ్చే రూ.2500 కూడా సర్పంచ్ ఎన్నికల కంటే ముందే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది

మహాలక్ష్మి పథకం విస్తరణ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ ఆరు గ్యారెంటీలను అమలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ( 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా ప్రారంభమై.. పలువురు లబ్ధిదారులకు మొదటి విడత నిధులు కూడా అందాయి

కోటి మంది మహిళలు కోటీశ్వర్లు గా..తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులనే చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని సీఎం రేవంత్ రెడ్డి చాలా సార్లు ప్రకటన చేశారు. అందులో భాగంగానే మహిళలకు ఆరు గ్యారంటీల రూపంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా 18-55 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించే దిశగా కాంగ్రెస్ సర్కార్ సిద్ధం అవుతోంది. ఈ మేరకు అధికారులు విధి విధానాలను రూపొందిస్తున్నారు

స్థానిక సంస్థ ల ఎన్నికల ముందే..స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే మహిళల ఖాతాల్లోకి రూ. 2,500 జమ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రైతులకు రైతు భరోసా నగదు జమ చేసిన ప్రభుత్వం.. మహిళలకు సైతం ఈ పథకాన్ని అమలు చేసి ఎన్నికల్లోకి వెళితే మరింత లాభసాటిగా ఫలితాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అధికారులు సెర్ప్, మెప్మా నుంచి మహిళల వివరాలను తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు.

తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం.. ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలను అధికారులు ముమ్మరంగా రూపొందిస్తున్నారు. 55 ఏళ్ల లోపు మహిళలను ప్రధాన లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని, ప్రభుత్వ పింఛను (వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛను వంటివి) పొందని కుటుంబాల్లోని మహిళలకే ఈ సహాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రభుత్వ హామీల అమలులో పారదర్శకతను, సామాజిక న్యాయాన్ని పాటిస్తుందని స్పష్టం చేస్తుంది

# ఎన్టిపిసి టౌన్షిప్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి పర్మనెంట్ టౌన్షిప్ కాంగ్రెస్ పార్టీ 24వ డివిజన్ అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ కొలాని, కవిత ,వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే సత్తిమని మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలందరూ బోనాలు ఎత్తుకొని ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ యాదవ్, తోట చిన్నయ్య , దాడి నరసయ్య, భాస్కర్ రెడ్డి, బి. రాజేశం, కారంగుల శ్రీనివాస్, గుర్తింపు యూనియన్ నాయకులు ఆరేపల్లి రాజేశ్వర్, వేముల క్రిష్ణయ్య, గొల్లపెల్లి సత్యనారాయణ, ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు సాధించిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ర్యాంకుల్లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించి%శీ%ది. దేశవ్యాప్తంగా 4589 పట్టణాలతో పోటీ పడి 216 వ ర్యాంకు సాధించడం విశేషం . అలాగే తెలంగాణ రాష్ట్రం లోని 143 మునిసిపాలిటీలలో 28 వ స్థానంలో నిలిచి%శీ%ది. ఈ ఏడాది మల్కాపూర్ వద్ద నిర్మించిన ఎఫ్ సి టి పి ఉపయోగంలోకి తీసుకు రావడంతో రామగుండం నగర%శీ% కు ఓ డి ఎఫ్ ప్లస్ ప్లస్ హెూదా దక్కి%శీ%ది. రామగుండం నగరం మెరుగైన ర్యాంకు సాధించడానికి ఈ హెూదా తోడ్పడింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. కాగా రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించడానికి కృషి చేసిన అధికారులు , సిబ్బందిని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అభినందించారు

# ప్రతి ఒక్కరు విరి విరిగా మొక్కలు నాటాలి

## జిల్లా వైద్యాధికారి మల్లికార్జున రావు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జులై 17 :**
వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని జిల్లా వైద్య అధికారి మల్లి కార్జున రావు అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం చేపట్టిన వన మహెూత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఫీవర్ సర్వే, డయోరియ ప్రోగ్రాం,టీబీ ముక్త్ భారత్ వంటి కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధి కారులు డాక్టర్ కమల్ హాసన్, డాక్టర్ స్రవంతి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్, సూపర్వైజర్లు సుజన,రజని, సులోచన,వైద్య సిబ్బంది, ఎంపిహెచ్ఓలు ఏసీ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మిత్తరి పాండరి పాల్గొన్నారు

# ఒరుగునీటి కాలువల్లో చెత్త పడవేయవద్దు

## ... డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మురుగు నీటి కాలువల్లో చెత్త పడ వేయవద్దని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గానగర్ లో మురుగునీటి కాలువ కు జాలీ ఏర్పాటు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే చెత్తను బయట రోడ్లు, కాలువలలో వేయకుండా స్వచ్ఛందంగా మునిసిపల్ వాహనాలకు అందించి సహకరించాలని కోరారు. అంతకుముందు ఫైవ్ ఇంక్ లైన్, విట్ఠల్ నగర్ , పరశురాం నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వీర్లపల్లి ,లక్ష్మీ పురం ప్రాంతాల్లో పిచ్చి చెట్లు, పొదలు తొలగించారు.ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కిరణ్, కుమారస్వామి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలి

## ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - అటవీ భూముల్లో నూతన ఆక్రమణలకు ఆస్కారం లేదు

## అటవీ శాఖ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి , ప్రతినిధి జూలై-17 అక్షరం న్యూస్**



రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి అటవీ శాఖ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని , చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా నూతనంగా అటవీ ఆక్రమణలకు తావు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. అటవీ భూములు, పట్టా భూములకు పక్కాగా డిమార్కింగ్ చేయాలని అన్నారు. మండలంలో తహసిల్దార్ తో అటవీ అధికారులు భూముల రికన్సిలేషన్ చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములలో సాగు చేసుకునే వారి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో చిన్న చిన్న అభివృద్ధి పనులకు అవసరమైన మరమ్మత్తు పనులకు అనుమతులు సకాలంలో జారీ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , జిల్లా అటివిశాఖ అధికారి శివయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.""""

# పారిశుద్ధం పనులపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టండి

**మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ కు సిపిఐ ఆధ్వర్యంలో మెమో రడం అందజేత**



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 17/(అక్షరం న్యూస్ ):-** మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు.గురువారం నాడు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ని మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వనైనది.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్ నేపథ్యంలో విలీన గ్రామాలలో దోమలు స్వైరా విహారం చేస్తున్నాయన్నారు.దీంతో పగలైనా రాత్రి అయినా కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు.దోమల వలన ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి తక్షణమే దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని, సైడ్ కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించాలని, పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు జన్ను రాజేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మన్యం ప్రజలకు బట్టలు,విద్యార్థులకు పెన్నులు పెన్సిలు,పంపిణీ

**బనిశెట్టి విజయ వెంకటేష్ లను అభినందించిన సువార్త నాయకులు పెద్దాడ యోహాను**



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 17/(అక్షరం న్యూస్ ):**
-కేసముద్రం కి చెందిన పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ ల ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడు తుండగా ఈనెల 16 తేదీన మన్యంలో మహా ఘనుడు సువార్త ప్రోగ్రామ్ ద్వారా యో హాన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని మన్యం ప్రాంతంలోని ట్రైబల్, రంపచో డవరం,మారేడు మిల్లి, మండలాలలోని బొద్దులూరు, డోల గండి, కంచర్లపాడు, దూకిసిడిగా, పొట్ల వాల,బొజ్జల గొంది,కుట్రవాడ, గ్రామాలలోని నిరుపేద ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థు లకు,బట్టలు,టీషర్ట్స్,పెన్నులు,పెన్సిల్ పంపిణీ చేయడం జరిగింది.నిరుపేదలకు సేవ సహాయ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని గత ఐదు సంవత్సరాలుగా మా ఈ ప్రాం తాలలో చేస్తున్న వీరి సహాయాన్ని బట్టి దేవుడు ఇంకా వీరిని దీవించాలని మన్యంలో మహా ఘణుడు సువార్త నాయకులు పెద్దడ యుహన్ హరి బృందం ఆనందం వ్యక్తం చేశారు. విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ ఆ దేవుడి దీవెనలు ప్రజల ఆశీర్వాదాల ద్వారా రాబోయే రోజుల్లో దేశ వ్యా ప్తంగా అనేక నిరుపేద ప్రజలు విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకా రాలు అంది స్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల యేసు శైలేష్ సామ్యూల్ రవి సాగర్ స్టీఫెన్, రాజు,దివ్య జాన్,గ్రేసి, దెబ్బొరా, జ్యోతి, శ్రీజ, లక్ష్మి, తోపాటు ఇంకా 50 మంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**మహబూబాబాద్/ కేసముద్రం /జూలై 17/(అక్షరం న్యూస్ ):**
-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మినగర్,బ్రహ్మగారి తండా,కిష్టాపురం, జమలాపురం,బీసీ కాలనీ, లచ్చరామ్ నాయక్ తండ కాలనీలలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులతో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం అని ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి విడతలో కేసముద్రం పట్టణానికి 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా మెంబర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బలు నాయక్, జల్లంపల్లి శ్రీనివాస్,బాధ్య నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్,ఎండీ ఆయుబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,తెరల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,ఎండీ రషీద్ ఖాన్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,ఎండీ తాజోదిన్,అల్లం నిరంజన,బన్నిశెట్టి వెంకటేష్,ఎలందేర్,గొట్టం రమేష్,ముజ్జు షేక్, కోదండ పని,ఎండీ రఫీ,హరి కృష్ణ, ఎండీ సమీర్, ఆగే శ్రీను, సేవల్ శ్రీను,విక్కి,దాస్యం లక్ష్మణ్, ప్రేమ్,సుందర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు,మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా పదవీ బాధ్యతల స్వీకరణ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 17 అక్షరం న్యూస్:** రామగుండం-3 ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా నియమితులైన సి.జె. సురేఖ గురువారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. వారు భూపాలపల్లి ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతి గా పనిచేసి ఆర్.జీ-3 ఏరియాకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు..

# పేదల కోసం పోరాటం చేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ

**ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ...**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి**



**పెద్దపల్లి టౌన్ జూలై 17 అక్షరం న్యూస్**
పేదల ప్రజల కోసం పోరాటం చేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం రోజున పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ భవన్ లో సిపిఐ 4వ మహాసభలను ఘనంగా నిర్వహించారు ఈ మహాసభలకు ముందు పతాకావిష్కరణ సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ చేయగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అమరుల స్తూపానికి నివాళులు అర్పించారు. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లో మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం వ్యవహరించారు ఈ మహాసభలలో సంతాప తీర్మానం తో పాటు సిపిఐ జిల్లా రాజకీయ రిపోర్టును జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం ప్రవేశపెట్టారు అనంతరం జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి లు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు కలిగిన పార్టీ అని, పార్టీని కార్యకర్తలు రక్షిస్తే పార్టీ ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని, సిపిఐ లో ఉన్న అనుబంధ సంఘాలు, సిపిఐ కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో కార్మిక చట్టాలు సిపిఐ పోరాటాల ద్వారానే ఏర్పడ్డాయని, ఆ చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని పేర్కొన్నారు సిపిఐ పార్టీ ఆవిర్భావ%శీ% నుండి ఇప్పటివరకు తెలంగాణలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిందని ఈ ఉద్యమంలో అనేకమంది సిపిఐ నాయకులు అమరులయ్యారని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణలోని భూములను సిపిఐ పార్టీ ద్వారానే పంచిపెట్టడం జరిగిందని తెలిపారు ఎర్రజెండా కింద ఉన్న అన్ని పార్టీలు ఏకమై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు విద్య, ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసే కార్మికుల హక్కులను, మహిళలకు వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సుప్రీం కోర్ట్ ఈ కేసును సుమోటో ద్వారా స్వీకరించి మావోలపై కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న మారనకాండను నిలిపివేసేటట్లుగా ఆదేశాలు ఇవ్వాలని, ఆటవిక చట్టాన్ని అమలుపరుస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నివారించి భారతదేశంలోని కమ్యూనిస్టులు ఒకే తాటిపై వచ్చి, కార్మికుల, కర్షకుల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. మావోలను అంత చేయడం వారి తరం కాదని, బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ అజెండాను భారతదేశంలో అమలు చేస్తుందని, దానిని ఎలాగైనా తిప్పి కొడతామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు సిపిఐ పార్టీ పెద్దపెల్లి జిల్లాలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ...సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లాలో బలోపేతం చేయాలని, దానికి పెద్దపెల్లి జిల్లాలోని సిపిఐ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే కార్మిక, కర్షకుల హక్కులను సాధించవచ్చునని , పెద్దపెల్లి జిల్లాలో సింగరేణి లో పనిచేసే కార్మికులు పోరాటాల ద్వారా నే తమ హక్కులు సాధించుకున్నారని తెలిపారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్ మాట్లాడుతూ.. పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చు అని, పెద్దపెల్లి జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త తమవంతుగా పరిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రాజ్యాధికారమే లక్ష్యంగా ముదిరాజులు పోరాడాలి

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాల్లో మనమే గెలవాలి**

**రాజకీయ పార్టీలకు ముదిరాజులు ఓటు బ్యాంకు గా మారకూడదు**

**మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభ లో కామారెడ్డిజిల్లాముదిరాజ్ మహాసభఅధ్యక్షుడు: డాక్టర్ బట్టు విట్టల్**

**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూలై 17/ అక్షరం న్యూస్**
రాజ్యాధికారంలో వాటాయే లక్ష్యంగా ప్రతి ముదిరాజ్ బిడ్డ పోరాడాలని కామారెడ్డి జిల్లా ము దిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బట్టు విట్టల్ పిలుపునిచ్చారు.గురువారం ఎల్లారెడ్డి పట్టణంలో ని బాలగౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల ము దిరాజ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ స మావేశానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరైమాట్లా డారు జనాభాలో అత్యధిక శాతం ముదిరాజులు ఉ న్నప్పటికీ వారికిరాజకీయ పరంగావిద్యాఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు వారి జనాభా కు సరిపడా అవకాశాలురాక అణిచి వేతకుగురవు తున్నారని అన్నారు ఎన్నో ప్రభుత్వాలుమారిన ము దిరాజుల తలరాతలుమారడం లేదనిముదిరాజులు కేవలం ఆయా రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా మారారని గుర్తు చేశారురాజకీయ పార్టీలకు ముది రాజులు ఓటు బ్యాంకుగా మారకూడదని నాయక త్వ లక్షణాలను పెంచుకొని ఐక్యమత్యంతోకలిసిమె లిసి ఉండి ప్రజాప్రతినిధులుగా ఎదగాలన్నారు ఇక నైనాముదిరాజులు చైతన్యవంతమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీచేసి గెలు పొంది సత్తా చాటాలని పిలుపునిచ్చారు రానున్న ఎ న్నికల్లో సర్పంచులుగాఎం పీటీసీలుగా జెడ్పిటిసిలు గాముదిరాజులు గెలుపొందేందుకు కులస్తులందరూ సహకరించాలని ఆయన అన్నారు కులస్తుల మధ్య ఏవైనా మనస్పర్ధలు గొడవలు ఉంటే సామరస్యంగా కూర్చుని పరిష్కరించుకోవాలని కక్షలు పెంచుకొని ఒకరికొకరు సహకరించుకోకుండా ఇతరులకు రాజ కీయ అవకాశాలు కల్పించకూడదన్నారుత్వరలోనే మండలంలోని అన్నిగ్రామాల్లోపర్యటించి సంఘాలు లేని గ్రామాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటానన్నారు అంతకు ముం దు స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు కొండం గారి రాములుకుడుముల సత్యనారాయణలు మా ట్లాడుతూ ముదిరాజులలో ఐక్యత లోపించిందని ఇ కనైనా ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని ఐక్యమత్యం గా ఉండి చట్టప్రకారం రాజ్యాంగం ప్రకారం మనకు రావాల్సినవాటాలనుహక్కులనుసాధించుకుందాం అన్నారు ప్రతి ఒక్కరూ సంయమనంతో ఆలోచించి రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీచేసే ముదిరా జు వ్యక్తులకు మద్దతు తెలిపి అధిక సంఖ్యలో వా రు గెలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారుఇతర కులస్తులకు కాకుండా ముదిరాజులకు మాత్రమే ఓ టు వేసుకుంటే ఎందరో ప్రజాప్రతినిధులు పెరుగుతా రని తద్వారా ముదిరాజుల నాయకత్వం మెరుగుప డుతుందన్నారుఏవైనామనస్పర్ధలు ఉంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు అంతిమంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ము దిరాజ్ కులస్తులుఎక్కువసంఖ్యలోగెలిచేలా చూడా లనివారుపిలుపునిచ్చారుఅనంతరం జిల్లా అధ్యక్షు డుబట్టువిట్టల్ ముదిరాజ్ నూతనమండలయువజ న కమిటీల కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఎల్లారెడ్డి మండల ముదిరాజ్ విభాగాల నూతన కా ర్యవర్గాలు.. ముదిరాజ్ సంఘం ఎల్లారెడ్డి మండల గౌరవాధ్యక్షు లుగా కుడుముల సత్యనారాయణ అధ్యక్షులుగా కొండంగారి రాములు కార్యనిర్వాహక అధ్యక్షులుగా దుద్దుల సాయిరాంఉపాధ్యక్షులు నీలసిద్ధిరాములు జక్కుల అశోక్ బాలయ్య ఒట్లం భాస్కర్ బోనగిరి ఎ ల్లయ్యలు ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ కార్యదర్శ లుగా కాశీరామ్ లక్ష్మయ్య చంద్రబాబు దత్తు రవీంద ర్ కాశిరాం కోశాధికారిమర్రి సూర్య ప్రకాష్ కార్యవర్గ సభ్యులుగాకేబీరాజుపాండుగంగాధర్



సాయిబాబా వెంగల్ రాములులను ఎన్నుకున్నారు యువజన కమిటీ అధ్యక్షులుగా.. కిరణ్ తేజ ఉపా ధ్యక్షులు జనముల పోచయ్య బద్దుల రాములు నీ లరవి క్యాస రమేష్ ప్రధాన కార్యదర్శి కంచుమల్లె మహేందర్ ఉప కార్యదర్శిలు చింతల రమేష్ పెద్ద బోయినవిటల్ అంజయ్య తలారి సాయిలు నాగ రాజు లచ్చయ్య ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్ను కున్నారుఈ కార్యక్రమంలో స్థానిక మాజీ మున్సిప ల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సొసైటీ చై ర్మన్ ఏగుల నర్సింలు బోన్ల సాయిలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్ స్థానిక సొసైటీ సీఈఓ విశ్వనాథండైరెక్టర్ మర్రి సూర్యప్ర కాష్ఆయా గ్రామాల తాజామాజీ సర్పంచులు సాయిరాం బాల య్య ఎల్లయ్య రవీందర్ లక్ష్మయ్య కాశీరాం సంగమే శ్వర్ సంతోష్ కుమార్ మాజీ ఉప సర్పంచ్లు శ్రీకాంత్ యాదయ్య గంగాధర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకు లు వెలుట్ల సంతోష్ కుమార్ నీలరవి ఒట్లం భాస్కర్ ఆయా గ్రామాల ముదిరాజ్ కులస్తులుఅధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )**
ఇటీవలే ముస్తాబాద్ మండల కేంద్రం లోగుండెపోటుతో మృతి చెందిన మంగలిరమేష్ కుటుంబానికి బీజేపీ జిల్లానాయకులు గురువారం శీలంరాజు గ 50 కేజీ ల బియ్యాన్ని అందచేశారు వారి కుటుంబాన్ని పరామర్శించారు, ప్రగాఢ సానుభూతి ని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగుఅంజాగౌడ్. జిల్లాకార్యదర్శి మీససంజీవ్, కరుణాకర్, నాగరాజు,మంగలిబాలయ్య.శ్రీనివాస్,నారాయణ పాల్గొన్నారు

# బదిలీ వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 17 అక్షరం న్యూస్:**
రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఫైనాన్స్ విభాగంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, రామగుండం-2 ఏరియాకు బదిలీపై వెళ్తున్న ఎన్.శిరీష ను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గురువారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. అలాగే రామగుండం-3 ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన సి.జె.సురేఖ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురామ్, అధికారులు విక్రమ్, శ్రీహర్ష, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో పర్యటించిన ఎన్సీపీ కన్సల్టెంట్ బృందం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పురపాలక పరిపాలనా శాఖ ఆదేశాలతో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్ మెంట్ , ఎన్ సి పి కన్సల్టెంట్ బృందం రామగుండం నగరంలో గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. రాముని గుండాల లో స్కై వే , రింగు రోడ్డు , బండ్ డెవలప్మెంట్ తదితర ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయి. క్షేత్ర పర్యటనలో భాగంగా ఈ బృందం రామగుండం రైల్వే స్టేషన్, రాముని గుండాలు, నిర్మాణం లో ఉన్న విట్ఠల్ నగర్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ , ఎన్ టి ఆర్ నగర్ మార్కెట్ , పాత మునిసిపల్ ఆఫీస్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్ అండ్ షాపింగ్ కాంప్లెక్స్, లక్ష్మీ నగర్ ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ లను సందర్శించింది. ఈ బృందంలో ఎన్ సి పి కన్సల్టెంట్ సభ్యులు ప్రదీప్, చందన, బాబాజీ, వంశీ, ఉమర్ ఉండగా రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శాంతి స్వరూప్ , ఎస్ కె అసోసియేట్స్ ప్రతినిధి కొండాల్ రెడ్డి వారి వెంట ఉండి పనుల ప్రాధాన్యత ను ప్రత్యక్షంగా వివరించారు.

# సింగరేణి పీఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్ ప్రదానం

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీ రాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం నిజామాబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ నుండి డాక్టరేట్ సర్టిఫికెట్ ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు.'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్ ను బహూకరించారు.ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారు... దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబహుళ్యంలోకి తీసుకెళ్లడంలో, సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని వివరిస్తూ శ్రీ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు.ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీ హెచ్ డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీ శ్రీకాంత్ పీ హెచ్ డీ సాధించటంపై ఛైర్మన్ %డ% ఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు.అలాగే ఈడీ(కోల్ మూమెంట్) శ్రీ ఎస్.డి.ఎం సుభాని, జీఎం(మార్కెటింగ్) శ్రీ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు తమ అభినందనలు తెలిపారు.

# వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్‌కి టీఎన్జీవో నాయకుల శుభాకాంక్షలు



**పెద్దపల్లి టౌన్ జూలై 17 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాకు నూతనంగా బదిలీ మరియు పదోన్నతి పై నూతనంగా వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి డిఏవో బి .శ్రీనివాస్ ని పెద్దపల్లి జిల్లా టిఎన్జివో ల సంఘం ఎంప్లాయిస్ జేఏసీ అధ్యక్షుడు బొంకురి శంకర్ పెద్దపల్లి జిల్లా తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారులు ఐక్య వేదిక సంఘం టివివిఏఏవి నాయకులు స్వాగతం పలికారు వారు పెద్దపల్లి జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రభుత్వం రైతుల కోసం తీసుకొచ్చే ఎటువంటి పథకాలు అయినా విజయవంతంగా చేస్తామని నిరంతరం రైతులతో మమేకం అవుతూ వ్యవసాయాన్ని లాభాల బాటలో నడిపిస్తాం అని తెలపడం జరిగింది డిఏవో శ్రీనివాస్ ఏఈవో లకు క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్న ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఎటువంటి ఒత్తిడి కి గురికాకుండా అన్ని పనులను పూర్తి చేద్దాం అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఎన్జివో జిల్లా కార్యవర్గ సభ్యులు మహేందర్ శ్రీధర్ శ్రీనివాస్ అలాగే పెద్దపల్లి ఏడిఏ శ్రీనాథ్ మంథని ఏడిఏ అంజనీ మిశ్రా డిఏవో ఆఫీస్ స్టాఫ్ మరియు ఏఇవో ల ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు వినయ్ కుమార్ కార్యదర్శి పూర్ణ చందర్ కోశాధికారి రాకేష్ కార్య వర్గ సభ్యులు కె. ప్రశాంత్ డి ప్రశాంత్ రాకేష్ వినీత్ రవితేజ గణేష్ కల్పన సువర్చల అరవింద్ ఇతర జిల్లా ఏఇవో లు పాల్గొన్నారు

# ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల హజరు పక్కాగా నమోదు చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**భవిత సెంటర్లలో అభివృద్ధి పనులు ప్రారంభించాలి**

**విద్యాశాఖ పనితీరు పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి , ప్రతినిధి జూలై-17 అక్షరం న్యూస్:**

ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల హజరు పక్కాగా నమోదు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పని తీరు పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.భవిత కేంద్రాల అభివృద్ధి, టీచర్స్, విద్యార్థుల ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో హాజరు నమోదు, సుల్తానాబాద్ మండలంలో పైలట్ గా చేపట్టిన మిడ్ డే మిల్స్ యాప్ తదితర అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను మనం తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ (ఫేస్ రిక్నాగిషన్ సిస్టం) ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో 68 శాతం వరకే విద్యార్థుల హాజరు ఉండటం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెగ్యులర్ గా పాఠశాలలకు పిల్లలు వచ్చేలా ప్రోత్సహించాలని , గైర్హాజరైన విద్యార్థులను ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ లు వారి మండలంలో 5 పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఆన్ లైన్ లో వివరాలు సరిగ్గా నమోదు చేస్తున్నారా పరిశీలించి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మిడ్ డే మీల్స్ వివరాలను యాప్ లో అప్ డేట్ చేసి, ఆ యాప్ వివరాల ప్రకారం పేమెంట్ చేసేందుకు బిల్లులు సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో రాబోయే ఐదు సంవత్సరాలలో ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం లేకుండా మౌలిక వసతుల కల్పన చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీతను జాతీయ గ్రంథంగా ప్రకటించాలి

**బడి పిల్లల పాఠ్యాంశంలో భగవద్గీతను చేర్చాలని గీతా వాహిని వ్యవస్థాపకురాలు శ్రీదేవి సదానంద రెడ్డి డిమాండ్**






**వికారాబాద్, జులై 17,అక్షరం ప్రతినిధి:**

గీతావాహిని ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా వికారాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఆషాడ మాస భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించారు. దీని ముగింపు కార్యక్రమం మారుతీ నగర్ కాలనీలోని వైభవలక్ష్మి దేవాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతావాహిని వ్యవస్థాపకురాలు, అనంతగిరి (వికారాబాద్) జిల్లా అధ్యక్షురాలు తొడిగళ శ్రీదేవి సదానంద రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి భగవద్గీతను చేర్చాలనే దృఢ సంకల్పంతో సనాతన ధర్మ పరిరక్షణకై ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. 8 సంవత్సరాల నుంచి వికారాబాద్ ప్రాంతంలోని పలు దేవాలయాలలో భగవద్గీత తరగతులను నిర్వహించి సుమారు వెయ్యి మంది మహిళలకు, 600 మంది విద్యార్థులకు భగవద్గీతను నేర్పించడం జరిగిందన్నారు. భగవద్గీతను జాతీయ గ్రంథంగా ప్రకటించి, దానిని బడి పిల్లల పాఠ్యాంశంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించి, దాని సారాంశం తెలుసుకుని, జీవితంలో ముందుకు ఎదగాలని సూచించారు. భవిష్యత్తులో కూడా భగవద్గీతకు సంబంధించిన అనేక కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భగవద్గీత జ్యోతిని ఇంటింటా వెలిగించాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు కురుక్షేత్రంలో, అయోధ్యలో, యాదగిరిగుట్టలో, ముచింతల్లో సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించామని భవిష్యత్తులో ద్వారకలో, పూరి జగన్నాథ ఆలయంలో నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. అలాగే దశ సహస్ర గల గీత పారాయణం వచ్చే సంవత్సరంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మహత్కర కార్యక్రమాలకు మనసా, వాచా, కర్మణా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత వాహిని ఉపాధ్యక్షురాలు మొణిగారి లావణ్య, ప్రధాన కార్యదర్శి జయశ్రీ, కోశాధికారి వరలక్ష్మి, కమిటీ సభ్యులు ఝాన్సీ లక్ష్మి, విజయ, నీరజ, మాధురి, సునీత, వరలక్ష్మి, స్వాతి, జోష్న, సరల, కరుణ, సుధా, నాగరాణి, సంజీవరాణి, సరిత, రజిత, లక్ష్మి, మమత, సుమ, మాజీ మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, ఆలయ నిర్వాహకులు స్వరూప రమేష్, అర్చకులు విక్రమ్, మాజీ ఎంపీపీ చంద్రకళ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర పోరాటం !

## - రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్

**ఇంటి స్థలాల కోసం త్వరలో ఉద్యమం ! జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



**సంగారెడ్డి / సంగారెడ్డి టౌన్ / జులై 17/ అక్షరం న్యూస్ -:**

జర్నలిస్టుల హక్కులను సాధించేందుకు నిరంతరం పోరాడే సంఘం టి యు డబ్ల్యూజే (ఐ జేయు) మాత్రమే నని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ అన్నారు. గురువారంనాడు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఫైసల్ మాట్లాడుతూ దశాబ్దాలుగా జర్నలిస్టుల కోసం తమ సంఘం పోరాడుతుందని చెప్పారు. మండల స్థాయి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను సాధించడం లోనూ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంలోనూ తమ సంఘం ఎంతో కృషి చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో హెల్త్ కార్డుల గురించి అనేకసార్లు విన్నవించామని, ఫలితం లేకపోయిందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో కూడా అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు .త్వరలో దీనిపైన ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరిని కలిసి తొలుతగా విన్నవిస్తామని అన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే అవసరమైతే మహాధర్నా చేపడతామని తెలిపారు. వచ్చే ఆగస్టు నెల రెండో తేదీ వరకు జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు.

జిల్లా యూనియన్ అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని అనేకమంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు రాలేదని చెప్పారు జిల్లా కేంద్రంలో సంగారెడ్డి తో పాటు అనేక చోట్ల జర్నలిస్టులు విన్నవిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు అందుకని త్వరలో దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డును అందించేందుకు తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు అయినప్పటికీ ఆలస్యం జరుగుతున్నందున జర్నలిస్టు కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి జర్నలిస్టులకు వైద్యం భారంగా మారిందని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే హెల్త్ కార్డుల పాలసీని ప్రకటించాలని కోరారు. జర్నలిస్టుల గ్రూప్ ఇన్సూరెన్స్ పై కూడా జిల్లా స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. యూనియన్ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్,ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిక్,హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, అజిత్, సిద్దన్న పాటిల్, విల్సన్, మసూద్ ఖాన్, మథిన్, మల్లేశంబాసిత్, ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, సత్యనారాయణ, వెంకటేష్ యాదగిరి, హాజీ, నరేష్, మినాజ్, ఆంజనేయులు సంతోష్ , హరి, హబీబ్ బాబ కృష్ణతదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా సమావేశానికి హాజరైన ఎం ఏ కే ఫైసల్ కు యూనియన్ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.



# ఆరోగ్యం- మహాభాగ్యం

## వానాకాలంలో బోడకాకర కూర తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?

బోడ కాకరకాయ చూడటానికి గుండ్రంగా, ఆకుపచ్చగా, దానిపైన సుతిమెత్తని పిలకలతో ఉంటుంది. ఈ బోడ కాకరకాయలతో కూర వండితే



వచ్చే రుచి గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకరకాయ కూరతో రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ( ఉన్నాయి. ముఖ్యంగా వానాకాలంలో బోడకాకర కాయ కూర తినడంవల్ల ఆరోగ్యపరమైన లాభాలు చాలా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..బోడ కాకరకాయను ఆరోగ్యపరంగా ఉత్తమమైన కూరగాయల్లో ఒకటిగా చెప్పవచ్చు. ఎందుకంటే చికెన్, మటన్ లాంటి మాంసాహారాల్లో కూడా లభించని పోషకాలు బోడకాకరకాయలో లభిస్తాయి. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఈ పోషకాల మోతాదు ఎక్కువ. అందుకే వర్షాకాలంలో బోడ కాకర తినడంవల్ల వైరల్ ఇన్ఫెక్షన్‌లు దరిచేరవట. బోడకాకరలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ డైట్‌లో బోడకాకరను చేర్చుకోవాలని నిపుణులు చెబుతుంటారు.బోడ కాకరలో ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్పరస్ లాంటివి ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా బోడకాకరను తినాలని అంటారు. డయాబెటిస్ ఉన్నవారు కూడా వర్షాకాలంలో బోడ కాకరకాయ తినడంవల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బోడకాకరలో గ్లైసెమిక్ తక్కువగా ఉండటంవల్ల మధుమేహులకు మేలు చేస్తుంది. బోడకాకరలో విటమిన్ సీ కూడా పుష్కలంగా ఉంటుంది. అదేవిధంగా ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్పరస్ లాంటి వాటిని ఎక్కువ మోతాదులో కలిగి ఉంటుంది. అందుకే బోడ కాకరను తరచూ తినడంవల్ల క్యాన్సర్ లాంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. అంతేగాక బోడకాకర రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిసుంది. గుండె సమస్యలను కూడా దరిచేరనివ్వదు.బోడ కాకరలో విటమిన్ సీతోపాటు కాల్షియం కూడా పుష్కలంగా ఉంటుంది. దాంతో ఇది ఎముకల బలోపేతానికి బాగా పనిచేస్తుంది. బోడకాకరను వర్షాకాలంలో తినడంవల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్ లాంటి వాటి నుంచి రక్షణ కలుగుతుంది. బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటంవల్ల రక్తపోటును నియంత్రిస్తుంది. అందుకే బీపీ రోగులకు ఇది మంచి ఔషధమని చెప్పవచ్చు.బరువు తగ్గాలనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిది. ఈ బోడకాకరను ప్రతిరోజూ తినడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఎందుకంటే బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో దీన్ని తరచూ తీసుకోవడంవల్ల త్వరగా కడుపునిండిన భావన కలిగి ఆకలిని నియంత్రిస్తుంది. ఫలితంగా జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

### రోజుకు ఎన్నిసార్లు భోజనం చేస్తే

## ఆరోగ్యానికి మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో.. వేళకు తినడం కూడా అంతే ముఖ్యం. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు మినరల్స్ (%వీఱఅవతీaశ్రీం%), ఫైబర్ (%ఖీఱవతీ%) లాంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. ఇక రోజుకు ఎన్నిసార్లు తినాలనేది సాధారణ అంశం. దీనికి ఒక ప్రామాణికం అంటూ ఏమీ ఉండదు. నిజానికి రోజుకు ఎన్నిసార్లు తినాలనేది వ్యక్తుల శారీరక స్థితినిబట్టి వేర్వేరుగా ఉంటుంది.సాధారణంగా అయితే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా ఆహారం తీసుకోవడం సముచితమని వైద్యులు చెబుతున్నారు. అయితే సాధారణ బరువు కంటే తక్కువ ఉన్నవారు, ఏదైనా శారీరక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారు రోజుకు నాలుగుసార్లు తినడం మంచిదని అంటున్నారు. డయాబెటిక్ పేషెంట్లు కూడా రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువసేపు ఆకలితో ఉంటే సమస్య మరింత పెరుగుతుందని అంటున్నారు.అదేవిధంగా ఊబకాయంతో బాధపడేవారు లేదా సాధారణం కంటే ఎక్కువ బరువు ఉన్నవారు రోజుకు రెండు లేదా మూడుసార్లు తిన్నా తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇక ఎవరైనా సరే ఆహారంలో అన్ని పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం తక్కువ కేలరీల ఆహారం, సాయంత్రం త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలని అంటున్నారు.అయితే వ్యక్తులు వారి శారీరక స్థితిని బట్టి రోజుకు ఎన్నిసార్లు తినాలో నిర్ణయించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నిసార్లు తీసుకున్నప్పటికీ ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని పాటించడం మేలని అంటున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో తినడంవల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేస్తుందని చెబుతున్నారు.

## జీడిపప్పును రోజూ అసలు ఎంత మోతాదులో తినాలి..?



ఎ జీడిపప్పును చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. దీన్ని అనేక మసాలా వంటల్లోనే కాక తియ్యని వంటకాల్లోనూ వేస్తుంటారు. జీడిపప్పు వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే జీడిపప్పును తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ పప్పును తింటే బరువు పెరుగుతామని భయపడుతుంటారు. జీడిపప్పును వాస్తవానికి ఎక్కువగా తినాల్సిన పనిలేదు. దీన్ని రోజూ గుప్పెడు మోతాదులో లేదా 30 గ్రాముల మేర తింటే చాలు, ఎన్నో లాభాలు కలుగుతాయి. గుప్పెడు జీడిపప్పును తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. 12 నుంచి 13 గ్రాముల మేర ఆరోగ్యకరమైన కొవ్వులు, 5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే 9 గ్రాముల పిండి పదార్థాలు కూడా అందుతాయి. జీడిపప్పులో విటమిన్లు కె, బి6, బి1, బి3, బి9 వంటి అనేక రకాల విటమిన్లు లభిస్తాయి. ఈ పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..జీడిపప్పులో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా కాపర్, మెగ్నిషియం, జింక్, ఐరన్, ఫాస్పరస్, మాంగనీస్, సెలీనియం అధికంగా ఉంటాయి. జీడిపప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, ఫాస్పరస్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రాకుండా రక్షిస్తాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.రోగ నిరోధక వ్యవస్థకు..జీడిపప్పులో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు చెందిన కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీడిపప్పులో ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ పప్పు క్యాలరీలను అధికంగా ఇస్తుంది కానీ ఇది తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. అందువల్ల జీడిపప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే మెగ్నిషియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా వాడుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి కూడా జీడిపప్పు మేలు చేస్తుంది. ఇందులో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.మెదడు ఆరోగ్యానికి..జీడిపప్పులో కాపర్, ఐరన్, జింక్ అధికంగా ఉండడం వల్ల ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చిన్నారులకు రోజూ ఈ పప్పును తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. ప్రతిభావంతులుగా మారుతారు. చదువుల్లో రాణిస్తారు. జీడిపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఫినోలిక్ లిపిడ్స్, టోకోఫెరాల్స్, ఫైటో స్టెరాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా జీడిపప్పును రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## షుగర్ పేషెంట్స్..

### ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?



ఇటీవలి కాలంలో చాలా మంది ప్రధానంగా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను లు కావొచ్చు. మరి షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అనే విషయం తెలుసుకుందాం.

అన్నంతో పోల్చితే.. చపాతీలు డయాబెటిస్ రోగులకు మంచిదని చెప్పొచ్చు. ఎందుకంటే చపాతీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సో చపాతీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను నెమ్మదిగా పెంచుతాయని చెబుతున్నారు. కాబట్టి డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి చపాతీలు మంచివే అని సూచిస్తున్నారు. రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది కాబట్టి.. ప్రతి రోజు చపాతీలు తినడం వల్ల లాభాలే ఉన్నాయని చెబుతున్నారు.

మలబద్దకం నివారణకు..రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాదు.. మలబద్దకం నివారణకు కూడా చపాతీలు ఉపయోగపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలకు ఉపయోగించే గోధుమ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీంతో మలబద్దకం నివారించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు నియంత్రణకు..బరువు నియంత్రణకు కూడా చపాతీలు దోహదపడుతాయి. ఒక చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. తర్వాగా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గేందుకు కూడా చపాతీలు సహాయపడుతాయి.

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌ను ఐఎన్టియుసి నాయకులతో కలిసి మెమొరాండం ఇచ్చిన వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్.

**కొత్తగూడెం ఏరియా లో గత రెండు సంవత్సరాల నుండి 2023- 24, మరియు 2024- 25, స్పోర్ట్స్ కు సంబంధించిన అట వస్తువులు, స్పోర్ట్స్ మెన్ ధరించే దుస్తులు ఇవ్వకపోవడంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌ను ఐఎన్టియుసి నాయకులతో కలిసి మెమొరాండం ఇచ్చిన వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సింగరేణి/ 17 జూలై/ అక్షరం న్యూస్: కొత్తగూడెం ఏరియా లో 2023- 24, మరియు 2024- 25, రెండు సంవత్సరాల నుండి స్పోర్ట్స్ కు సంబంధించిన వాలీబాల్, హాకీ, ఫుట్బాల్, తదితర అట వస్తువులు, అలాగే స్పోర్ట్స్ మెన్స్ ధరించే దుస్తులు ఇవ్వకపోవడంతో స్పోర్ట్స్ మెన్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు, గతంలో కూడా ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా రిప్రజెంటేషన్ చేయడం జరిగింది, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం శాలెం రాజు ను నాయకులతో కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ స్పోర్ట్స్ మెన్లకి సరైన టైంలో ఆట వస్తువులు దుస్తులు ఇచ్చినచొ వారు మరింత నైపుణ్యతను కనబరిచి సింగరేణి సంస్థకు మంచి పేరు తేవడంలో ముందుంటా రని ఈ సందర్భంగా తెలియజేశారు, దీనికి జిఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

## పెండింగ్ కేసుల పరిష్కారం కోసం 90 రోజుల పాటు మధ్యవర్తిత్వం డ్రైవ్

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 17 జులై/ అక్షరం న్యూస్: జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికి జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు 90 రోజులపాటు మధ్యవర్తిత్వం డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం కోసం మీడియేషన్ అనే పేరుతో ఈ డ్రైవ్ ను నల్సా, న్యూఢిల్లీ మరియు సుప్రీంకోర్టు యొక్క మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ సంయుక్తంగ నిర్వహిస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు డబ్బు, సమయం మరియు సత్వర న్యాయ పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ మధ్యవర్తిత్వంలో వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు, ప్రమాద క్లైమ్ లు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ మరియు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, రుణ రికవరీ కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రధాన కాలువ నుండి నీరు విడుదల చేయాలి



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)జూలై 17: ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రధాన కాలువ నుండి నీరు విడుదల చేసి రైతులను అద కోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపిపి వైకుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు గురువారం మెమొరాండం ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, పెండ్లి మల్లా రెడ్డి, కొర్ర రాజేందర్ నాయక్, బొల్లపల్లి శ్రీనివాస్, ముప్పిడి సాంబ, గౌస్, పరుశరాములు, నర్సింగరావు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల కాలువల ద్వారా సాగు నీరు అందించాలి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 17: దేవాదుల కాలువల ద్వారా పంట పొలాలకు సాగు నీరు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న పని తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన మెమొరాండం ను సిఎం నాయకులు గురువారం తహసీల్దార్ పణికిశోర్ కు అందజేశారు. కార్యక్రమంలో శాగ యాదగిరి.పొదల లవకు మార్. బీమగోని చంద్రయ్య, పులిగిల్ల రాజు, నామాల యాదగిరి, కుమ్మరికుంట్ల దాసు, సాంబరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట పట్టణాన్ని సుందరీకరిస్తాం..






**•దొంతికుంట చెరువుకు రింగ్ బండ్ ప్రణాళికలు సిద్ధం చేయండి..**

**•అశ్వరావుపేట మార్నింగ్ వాక్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /17 జులై /అక్షరం న్యూస్ : అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న అశ్వరావుపేట పట్టణాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి, సుందరీకరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం ఉదయం అశ్వరావుపేట రింగ్ రోడ్ నుండి దొంతికుంట చెరువు వరకు మంత్రి మార్నింగ్ వాక్ అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తో కలసి చేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి ప్రజలను పలకరిస్తూ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇటీవలగా మున్సిపాలిటీగా ఏర్పడిన అశ్వరావుపేట పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దొంతికుంట చెరువు పరిసరాలలో ఎనిమిది మీటర్ల వెడల్పుతో రింగ్ బండ్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని ప్రజల కోసం విశ్రాంతి కేంద్రంగా అభివృద్ధి చేయాలని, వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం కలిగిన పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే పట్టణంలోని రహదారుల వెంట చెత్త వెంటనే తొలగించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచేందుకు మురుగునీరు శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు, డ్రైనేజీ లైన్ల నిర్మాణం, విద్యుదీకరణ వంటి పనులు విడతల వారీగా చేపడతామన్నారు.ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నూతన మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రహదారుల సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వీరబాబు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 17 జులై/ అక్షరం న్యూస్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, పలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యకలాపాల ఇన్చార్జిగా, కొత్తగూడెం ములుగు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యునిగా, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలు హొదాల్లో పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడినిగా పేరున్న ఆయనను గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కరుణ కుమారి ఆయనకు పుష్పగుచ్చాన్ని అందించి ఘన స్వాగతం పలకడం తో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వీరబాబుకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగులను పరిచయం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను త్వరలో పరిశీలిస్తానని, ఆయా గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలతో సమానమని, అలాంటి దేవాలయాలను సంపూర్ణంగా తీర్చిదిద్ది ఉద్యోగులు సిబ్బంది సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు. అంతా కలిసిమెలిసి పని చేద్దామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి పాఠకులకు అనుకూలమైన వాతావరణాన్ని గ్రంథాలయాల్లో మరింతగా ఏర్పాటు చేద్దామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రంథాలయాల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకులు జి. మణి మృదుల, నాగన్న, మధుబాబు అశ్వరావుపేట నియోజకవర్గ బీసీ సంఘం యువజన అధ్యక్షులు పల్లె వరప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జల్లారపు ఈశ్వర్, భద్రాద్రి బీసీ సంఘం ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, లక్ష్మీదేవి పల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడియా నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ టవర్ పిల్లర్ ని ఎందుకు వదిలేసినట్టు?

- దళితుల ఇండ్లు వున్న రాజీవ్ నగర్, గాంధీ నగర్ ఏరియాల్లో ఏమో ఇండ్లు కూల్చివేసిన సంఘటన
- పాత వెదురుగట్ట రోడ్ దగ్గర మూల వద్ద రెండు వైపులా ఇండ్లు కోల్పోయిన నిరుపేదలు
- సెంట్రల్ లైంటింగ్ నిర్మాణం లో భాగం గా ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్ పిల్లర్స్
- టవర్ పిల్లర్ ని వదిలేసిన విద్యుత్ పిల్లర్ కాంట్రాక్టర్
- ఇదెక్కడి చోద్యం అంటున్న పట్టణ ప్రజలు
- అక్కడక్కడా ముందుకూ వెనుకకు నిర్మించిన విద్యుత్ టవర్ పిల్లర్ లు !
- కొన్ని ప్రదేశాల్లో గల్లీ రోడ్ లకు వెళ్లే మూలల మీదనే విద్యుత్ టవర్ పిల్లర్స్ నిర్మాణం

చొప్పదండి/ కరీంనగర్, జూలై 17 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా 33 కోట్లతో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణం లో భాగంగా రోడ్డు కు చివరన డ్రైనేజీ ముందర విద్యుత్ టవర్ పిల్లర్స్ నిర్మించారు. అయితే ఈ యొక్క విద్యుత్ టవర్ పిల్లర్స్ నిర్మాణం లో అక్కడక్కడా వివక్షత చూపారని ప్రజలు అంటున్నారు. ఒక విద్యుత్ టవర్ పిల్లర్ కి ఇంకో విద్యుత్ టవర్ పిల్లర్ కి నిర్థిష్టమైన దూరం నిర్ణయించారు. అయితే కొన్ని ప్రదేశాల్లో ఈయొక్క విద్యుత్ పిల్లర్స్ కొంచెం ముందుకు, కొంచెం వెనుకకు నిర్మించారని కొందరు ఇంటి యజమానులె చెపుతున్నారు. ప్రధాన రహదారి నుండి గల్లీ లకు, వీదులకు వెళ్లే మూలల మీదనే ఈయొక్క పిల్లర్ లను ఏర్పాటు చేసినారు. దీనివలన ప్రధాన రహదారి నుంచి గల్లీలకు వెళ్లే మూల ప్రదేశం కాబట్టి వాహన దారులు ఈయొక్క విద్యుత్ టవర్ లకి డీకొనే ప్రమాదం కూడా వుంది. అక్కడక్కడా అయితే కేవలం ఒక్క రూము వెడల్పు గల భవనం ల ముందు భవనం ల వద్ద ఈయొక్క పిల్లర్ ఏర్పాటు చేయటంతో వారి పరిస్థితి విచిత్రం గా తయారు అయింది. దళితుల ఇండ్లు వున్న రాజీవ్ నగర్, ఇందిరా నగర్ లలో ఏమో ఇండ్లు కూల్చివేసిన సంఘటన



పాత వెదురుగట్ట రోడ్ దగ్గర మూల వద్ద రెండు వైపులా ఇండ్లు కోల్పోయిన నిరుపేదలు. మరి ఈవిధంగా రెండు రకాల దొరణులు ఉండటం ఏమిటని చొప్పదండి పట్టణ ప్రజలు అంటున్నారు.సెంట్రల్ లైంటింగ్ నిర్మాణం లో భాగం గా ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్ పిల్లర్స్,ఎక్కడయితే విద్యుత్ టవర్ పిల్లర్ ఏర్పాటు చేయకుండా వదిలి వేశారో అక్కడ విద్యుత్ టవర్‌ని . ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు : కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్..





**జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచినపేట గ్రామంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /17 జులై/ అక్షరం న్యూస్ : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ గారి ఆధ్వర్యంలో జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచినపేట గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామంలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి సోడాలలో సుమారుగా 4,000/- ల రూపాయల విలువ గల గుడుంబాను, 15,000/- రూపాయల విలువ గల మద్యం బాటిళ్లను, 3500/- రూపాయల విలువ గల గుట్కాలను సీజ్ చేయడం జరిగిందని డిఎస్పీ వెల్లడించారు. సరిగ్గా పత్రాలు లేని 65 వాహనాలకు 8900/- రూపాయల జరిమానాను విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వం నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదరుని నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం



గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా, జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందిక పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో ఇందిరా మహిళ శక్తి సంబరాలు...





- **హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క**
- **పాల్గొన్న ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు/ 17 జూలై /అక్షరం న్యూస్ : ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు





మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ ( సీతక్క), భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపే ప్రభుత్వం. పేదలకు అండగా నిలబడే ఇందిరమ్మ పాలన ఇప్పుడు తిరిగి ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకుందని తెలిపారు గత పాలకులు పావల వడ్డీ పథకాన్ని రద్దు చేసి, మహిళలకు ఆర్థికంగా కుదేలయ్యేలా చేశారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం గత 18 నెలల్లో 856 కోట్ల వడ్డీ మాఫీ చేసి లక్షలాది మహిళలను తిరిగి భరోసా కలిగే స్థితికి తీసుకొచ్చిందని వివరించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'కోటి మందిని కోటీశ్వరులుగా చేయాలి' అనే ఆలోచన కేవలం హామీ కాదు %-% అది కార్యరూపం దాలుస్తోందని చెప్పారు మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు మెరుగైన వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 5 లక్షల గృహనిర్మాణ సహాయం వంటి పథకాలు మహిళల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయి, అని మంత్రి వివరించారు. రైతుబంధు, పంట పెట్టుబడి సాయం, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజుల్లో 9 వేల కోట్ల నిధుల జమ వంటి చర్యల ద్వారా రైతుల ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపారు. నూతనంగా 60 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు త్వరలోనే మరో 40 వేల నియామకాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మంది అర్హులకు రూ.5 లక్షల మంజూరు జరిగిందని, కేవలం ఇల్లందు నియోజకవర్గానికే రూ.240 కోట్లు కేటాయించామని, ప్రతి సోమవారం ఫౌండేషన్ నుండి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వం నిఖార్సైన చర్యలు తీసుకుంటోందని వివరించారు మహిళల ఆర్థిక అభివృద్ధి సమాజ అభివృద్ధికి నిజమైన బలమని పేర్కొన్నారు. ఈ సృష్టికి మూలం అమ్మ. మహిళ లేకుండా ఒక్క ఇల్లు సుఖంగా ఉండదు, ఒక్క ఊరు ఆనందంగా ఉండదు. అందుకే మహిళను గౌరవించాలి, నిలబెట్టాలి. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి అని ఆమె అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన 'ఇందిర మహిళ శక్తి' పథకం తెలంగాణ మహిళలకు ఆర్థికంగా స్వావలంబనను అందించడానికి ఒక మార్గదర్శకంగా నిలుస్తోందని ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా వడ్డీ లేకుండా మంజూరవుతున్న రుణాలు, మహిళా సంఘాల ప్రోత్సాహంతో ఎంతోమంది మహిళలు తమ జీవితాల్లో వెలుగు చూస్తున్నారని వివరించారు. ఒకప్పుడు బట్టలు కొనేందికైనా వడ్డీకి డబ్బులు తెచ్చుకునే పరిస్థితుల్లో ఉన్న మన మహిళలు, నేడు స్వయం ఉపాధిలో రూ. 20,000 నుంచి రూ. 30,000 వరకూ సంపాదిస్తున్న పరిస్థితి వచ్చింది. ఇది ఒక పెద్ద మార్పు, అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, మహబూబాబాద్ డిఆర్ డిఓ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఇల్లందు ఎంపీడీవో ధన్ సింగ్ డిఎస్ఓ రుక్మిణి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనినా, తదితరులు పాల్గొన్నారు.



## జూలై 23 తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి.

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- నూతన జాతీయ విద్య విధానాన్ని- 2020 రద్దు చేయాలి.
- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 17 /అక్షరం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఈ నెల 23 తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఈ బందులో అత్యధికంగా విద్యార్థి లోకం పాల్గొనాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ కోరారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు దేవేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీంద్ర మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయలేదని దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో గురి చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను (బిల్లులను) విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో పాఠశాల నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.మెస్ కాస్మొటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతంల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుప్రియ,తేజ,లాహరి,స్పందన, కీర్తి, కావ్య,మధు, సందీప్,సావూల్, ప్రవీణ్,సాయి వర్మ,అక్షిత్, చరణ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఇసుక లారీలను నియంత్రించాలి

- **ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు పట్టణంలో లారీల ప్రవేశం నిషేదించాలి..**
- **డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ సూపర్డెంట్ కి వినతి పత్రం**



జులై 17 /అక్షరం న్యూస్ : చర్ల దుమ్ముగూడెం ఇసుక ర్యాంపుల నుండి అధిక లోడు తీసుకొని అతివేగంగా భద్రాచలం పట్టణంలో పయనిస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబు లో డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేగంగా పయనిస్తున్న ఇసుక లారీలను నియంత్రించి ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయ సూపర్డెంట్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు ఆది లు మాట్లాడుతూ అధికలోడులతో అతివేగంగా సమయం సందర్భం లేకుండా పాఠశాలల జోన్ల మీదుగా లారీలు ప్రయాణించడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. బుధవారం ఇసుక లారీ అతివేగంగా పట్టణంలోని నన్నపనేని మోహన హైస్కూల్ సమీపంలో ట్రాన్స్ఫర్ అని ఢీకొనగా మూడు స్తంభాలు కూలిపోయాయి అని అర్ధరాత్రి ఆ సంఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పిందని అదే ఉదయం పనివేళలో జరుగుతే తీవ్ర ప్రాణ నష్టం జరిగి ఉండేదని అన్నారు. ఇసుక లారీలను నియంత్రించేందుకు పోలీస్ ఆర్టీవో శాఖలను సమన్వయం చేసి ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు పట్టణంలో ఇసుక లారీలను నిషేధించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా వందల కొద్ది లారీలు అధిక లోడులతో ప్రయాణించడం వల్ల రోడ్డును ధ్వంసం అయిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ఇసుక ర్యాంపుల నిర్వాహకులతో కుమ్మక్కవటంతోనే ఇటువంటి సంఘటనలు కొనసాగుతున్నాయని అధికారులు ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేసే ఇసుక లారీలను నియంత్రించాలని కోరారు. వీలైనంత త్వరగా ఇసుక లారీల నియంత్రణ జరగకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సరిహద్దుల దృక్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాకదాని మురళీకృష్ణ పోసి అజయ్ కుమార్ శ్రీను నాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా: పూజాహెగ్డే




రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు- ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు- ఆమె చెప్పారు. ఆరోజు తాను ఉపవాసం ఉన్నట్లు- తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'కూలీ' సిద్ధమవుతోంది. హార్బర్ ఇతివృత్తంగా సాగే కథ ఇది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల 'మోనికా' పాటను టీమ్ విడుదల చేసింది. ఇప్పటివరకూ ఈ పాట తెలుగు, తమిళం, హిందీలో 21 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌ను అందరూ మెచ్చుకుంటున్నారు.

## సోషియో డ్రామాగా వస్తున్న పరదా మూవీ




అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా'. భిన్నమైన సోషియో డ్రామా కథాంశంతో రూపొందింది. ఆగస్టు 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురాను న్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ఈవెంట్‌కు నిర్మాత సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక మంచి విడుదల తేదీ దొరకడానికి ఆరు నెలలు పట్టింది. అన్ని ఏర్పాట్లు- చేసుకున్న తర్వాత అదేరోజు పెద్ద సినిమా రిలీజ్ అయ్యేది. థియేటర్లు దొరకలేదు. అందుకే ఇంత సమయం పట్టింది. నిజం చెప్పాలంటే.. ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటించిన సినిమా వస్తుందంటే.. ఎవరూ ముందుకురారు. నిర్మాతలు, ఓటీటీ- సంస్థలు, ఒక్కోసారి ఆడియన్స్ కూడా ప్రోత్సహించడానికి ముందుకురారు. అది ఎంత మంచి సినిమా అయినా అంతే. దాన్ని తప్పు అని నేను అనడం లేదు. అది వాస్తవం. 'పరదా' కారణంగానే ఈ వాస్తవాన్ని తెలుసుకున్నాను. మా సినిమా సంవత్సరం క్రితమే రెడీ అయింది. ఏడాదిగా మా టీమ్ పడిన కష్టం దగ్గర నుంచి చూశాను. ఇది చిన్న సినిమా అని అందరూ చెబుతున్నారు.. కానీ ఇది చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. 'పరదా'ను థియేటర్‌లలో చూడాలని కోరుకుంటు-న్నాను. ఇప్పటివరకూ మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఇకపై కూడా ఇలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అనుపమ అన్నారు. చిరంజీవి పుట్టినరోజుకు మించి ఈ సినిమాను విడుదల చేయడానికి మంచి తేదీ ఉండదు. అందుకే ఆగస్టు 22న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించాం. నా మొదటి చిత్రం 'సినిమా బండి'కి ఇఫీలో అవార్డు వచ్చినప్పుడు నేను చిరంజీవి దగ్గర నుంచి దీవెనలు తీసుకున్నాను. 10 ఏళ్ల క్రితం రామానాయుడు స్టూడియోలో సురేశ్ బాబును కలిశాను. అప్పుడే నన్ను ప్రోత్సహించారు. 'పరదా' కథ విన్న తర్వాత సురేశ్‌బాబు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇది నాకెంతో ప్రత్యేకం. సినిమా అంతా పరదాలోనే ఉండాలంటే ఏ నటీ- అంగీకరించదు. ఇలాంటి ఛాలెంజింగ్ రోల్‌కు అనుపమ ఓకే చెప్పారు. మా టీమ్ అందరికీ ఇది బాహుబలి లాంటి సినిమా అని దర్శకుడు చెప్పారు. దీని -ట్రైలర్ చూసి నిజంగా షాక్ అయ్యాను. చిత్రబృందమంతా ఎంతో ఆసక్తిగా పనిచేసింది. ధైర్యంగా దీన్ని తీశారు. సినిమా పరిశ్రమ ముందుకుసాగాలి అంటే ఇలాంటి చిత్రాలు రావాలి. నటీనటులంతా వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారని నిర్మాత సురేశ్‌బాబు చెప్పారు. సినిమా ఎప్పుడు విడుదలైందనేది ముఖ్యం కాదని.. ఎంత విజయం సాధించిందనేది ముఖ్యమని సత్యదేవ్ అన్నారు.

# బాహుబలిని కట్టప్ప చంపకపోతే..


### సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ



బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది. ఈ మొత్తాన్ని మూడున్నర గంటలకు కాస్త అటూఇటూగా కట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీ-మ్ ఈ పనిలోనే ఉంది. కథాగమనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలను కలపడం కత్తిమీద సామే. ఇదే విషయమై చిత్ర బృందం కూడా స్పందించింది. అక్టోబరు 31న 'బాహుబలి: ది ఎపిక్'ను విడుదల చేయనున్నారు.

# ప్రభాస్ ఇంట్లో ఖరీదైన కల్పవృక్షం





సినిమాల విషయం పక్కన పెడితే లైఫ్ స్టైల్ విషయాల్లో ప్రభాస్ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. తాజాగా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన కొత్త ఇంట్లో ఏర్పాటు చేసిన ఒక విలువైన చెట్టుపై ఇప్పుడు అందిరి దీష్టి పడింది. అదే కల్పవృక్షం. ఈ చెట్టు- కోసం ప్రభాస్ ఏకంగా రూ. కోటి వరకు ఖర్చు పెట్టినట్టు- సమాచారం. ఈ విషయం సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. హిందూ పురాణాలలో కల్పవృక్షంకి ఎంతో ప్రాధాన్యత ఉంది. దేవతల వనంలో ఉండే ఈ చెట్టు-, భక్తుల కోరికలు తీర్చే చెట్టు-గా చెప్పబడుతుంది. శాంతి, సంతానం, సంపద లాంటి ఆశయాల కోసం ఈ చెట్టును కొందరు గృహప్రవేశం సమయంలో, పూజ స్థలాల్లో లేదా ప్రత్యేకంగా ఇంటి పెరట్లో ఏర్పాటు చేస్తారు. ఈ చెట్టు వయస్సును బట్టి దాని విలువ నిర్ధారితమవుతుంది. ఇప్పుడు ప్రభాస్ కొనుగోలు చేసిన కల్పవృక్షం వయసు దాదాపు 100 ఏళ్లు. అందుకే దాని ధర ఏకంగా కోటి రూపాయలు దాటిందట. ప్రభాస్ హైదరాబాద్‌లో నిర్మిస్తున్న విలాసవంతమైన కొత్త ఇంటిలో ఈ చెట్టును ప్రత్యేకంగా దిగించి నాటించారట. ఇది కేవలం సౌందర్యాని కోసం కాదు - ఓ శుభం, శాంతిగా ఉండేందుకు ఏర్పాటు- చేసినదట. ఇంత వరకు ఈ రేంజ్‌లో ఉండే కల్పవృక్షం కేవలం ముఖేష్ అంబానీ ఇంట్లో ఉందని సమాచారం. ఇప్పుడు ప్రభాస్ కూడా అదే తరహాలో స్థిరపడినట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్.

# జడేజా రాణించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది



ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు భారత్ గెలవడానికి 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ ప్రతిస్పందనగా భారత జట్టు 170 పరుగులు చేసి ఆలౌట్ అయింది. రెండవ ఇన్నింగ్స్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ చేయలేకపోయారు. దీంతో చివరికి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని ఇంగ్లాండ్ నిర్ణయించుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగలిగింది. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 104 పరుగులు చేశాడు. అతనితో పాటు, జేమీ స్మిత్ 51 పరుగులు, బ్రైడాన్ కార్స్ 56 పరుగులు అందించారు. దీనికి ప్రతిస్పందనగా, టీం ఇండియా కూడా తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున కెఎల్ రాహుల్ సెంచరీ సాధించగా, అతనితో పాటు రిషబ్ పంత్ 74 పరుగులు, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు, వారి బ్యాట్స్‌మెన్ అక్కడ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో, ఇంగ్లీష్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోతూనే ఉంది. అక్కడ కూడా జో రూట్ జట్టు తరపున అత్యధికంగా 40 పరుగులు చేశాడు. అతనితో పాటు కెప్టెన్ బెన్ స్టోక్స్ 33 పరుగులు, హ్యారీ బ్రూక్ 23 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ జట్టు 192 పరుగులు చేయగలిగింది. ఈ టెస్ట్ సిరీస్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ప్రదర్శన చూస్తుంటే.. 193 పరుగుల లక్ష్యాన్ని భారత్ చాలా సులభంగా చేరుకుంటుందని అంతా భావించారు. కానీ టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్ ఒత్తిడి వేరే స్థాయిలో ఉంటుంది. భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కూడా ఇలాంటిదే కనిపించింది. నాల్గవ ఇన్నింగ్స్‌లో, భారత బ్యాట్స్‌మెన్ ఒత్తిడికి లోనయ్యారు. యశస్వి జైస్వాల్ అయినా, శుభ్‌మాన్ గిల్ అయినా, కరుణ్ నాయర్ అయినా, ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ లో రాణించలేకపోయారు. టాప్ ఆర్డర్‌లో కెఎల్ రాహుల్, లోయర్ ఆర్డర్‌లో రవీంద్ర జడేజా జట్టును గెలిపించడానికి తీవ్రంగా శ్రమించారు. కానీ వారికి మరే ఇతర బ్యాట్స్‌మన్ నుండి సపోర్ట్ లేకుండా పోయింది. చివరికి మొత్తం భారత జట్టు 170 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లాండ్ తరపున ఆర్చర్ రెండవ ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టగా.. బెన్ స్టోక్స్, బ్రైడాన్ కార్స్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఈ ఇన్నింగ్స్‌లో జడేజా హీరోగా నిలిచారు. 181 బంతుల్లో 61 పరుగులు చేసి అజేయంగా తిరిగి వచ్చాడు.

## హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

**ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి**




హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీళ్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.

## ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్టు- తెలుస్తోంది. ఆల్రెడీ త్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు- తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లిష్ లో చేయాలి. అదేమంత పెద్ద కష్టం కాకపోయినా.. కొంత బడ్జెట్ పెరుగుతుంది. ఆ లెక్కలు అన్నీ కార్తికేయ చూసుకుంటున్నట్టు- తెలుస్తోంది. అన్నీ కుదిరితే త్వరలోనే దీనిపై అనౌన్స్ మెంట్ వస్తుంది.




# అదరగొట్టిన భారత మహిళల జట్టు

**ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో విజయం**



సౌథాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై తొలి టీ20 సిరీస్?ను 3-2 తేడాతో ఇప్పటికే నెగ్గిన టీమ్?ఇండియా, ఇప్పుడు అదే జోష్?లో తొలి వన్డేలో రాణించింది.అలా మూడు వన్డేల సిరీస్‌లో భారత్? శుభారంభం చేయగా, తొలి వన్డే ఆసక్తికరంగా సాగింది. హర్మన్‌సేన ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. అయితే తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది.బర్త్ డే గర్ల్ సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), డేవిడ్‌సన్ రిచర్డ్స్ (53) అర్ధశతకాలతో రాణించారు. దీంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అమన్‌జోత్ కౌర్ మరో వికెట్ తీసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీప్తి శర్మ (62లి: 64 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగింది. తన మెరుపు ఇన్నింగ్స్?తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (48: 54 బంతుల్లో 5 ఫోర్లు) అదరగొట్టింది. కానీ అర్ధశతకం మిస్ చేసుకుంది.వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. ప్రతీకా రావల్ (36), స్మృతి మంధాన (28), హర్లీన్ డియోల్ (27), హర్మన్ ప్రీత్ కౌర్ (17), రీచా ఘోష్ (10), అమన్‌జోత్ కౌర్ (20లి: 14 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఛార్లెట్ డీన్ 2, లారెన్ బెల్, సోఫీ ఎకెల్‌స్టోన్, లారెన్ ఫైలర్ ఒక్కో వికెట్ తీశారు. తొలి వన్డేలో విజయంతో విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యం సాధించింది. లక్ష్య ఛేధనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఆడే ప్రయత్నంలో స్మృతి మంధాన(28) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. దాంతో తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యమే నమోదైంది. ఆ తర్వాత ప్రతీకా రావల్ ఔటవ్వగా, హర్లీన్ డియోల్ వెనువెంటనే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(17) తన వైఫల్యాన్ని కొనసాగించింది. దాంతో భారత్ 124 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జెమీమాతో కలిసి దీప్తి శర్మ జట్టును ఆదుకుంది. ఈ క్రమంలో దీప్తి శర్మ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జెమీమా తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకుంది. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే రిచా ఘోష్(10) కూడా ఔటవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. భారత విజయానికి చివరి 33 బంతుల్లో 33 పరుగులు చేయాల్సి రాగా.. అమన్‌జోత్ కౌర్(14 బంతుల్లో 3 ఫోర్లతో 20 నాటౌట్) దూకుడుగా ఆడి భారత విజయాన్ని లాంఛనం చేసింది. వరుసగా రెండు బౌండరీలు బాది విజయాన్ని అందించింది.



# సరికొత్త సృష్టించిన ఆస్ట్రేలియా




27 పరుగులకే విండీస్ ఆలౌట్
176 పరుగులతో తేడాతో ఓటమి
ఆసీస్ చేతిలో 3-0 తేడాతో వైట్‌వాష్
ఆరు వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్
జమైకా కింగ్‌స్టన్ వేదికగా మూడో టెస్ట్

ఆస్ట్రేలియా టీమ్ సరికొత్త సృష్టించింది. వెస్టిండీస్‌ను కేవలం 27 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇది టెస్ట్‌ల్లో రెండో అత్యల్ప స్కోరు. జమైకాలోని కింగ్‌స్టన్ వేదికగా మూడో టెస్ట్ (డే అండ్ నైట్)లో 175 పరుగులతో విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. మొదటి టెస్ట్‌లో 159 పరుగుల తేడాతో.. రెండవ టెస్ట్‌లో 133 పరుగుల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక కెరీర్‌లో వందో టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న మిచెల్ స్టార్క్ భీకర బౌలింగ్‌తో విండీస్ బ్యాట్స్‌మెన్లను బెంబేలెత్తించాడు. స్టార్క్ 6 వికెట్లు తీయగా.. బొలాండ్ 3, హేజిల్‌వుడ్ ఒక వికెట్ తీశారు. ఆసీస్ బౌలర్లకు దెబ్బకు ఏకంగా ఏడుగురు వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్ డకౌట్ అయ్యారు. గ్రేవిస్ అత్యధికంగా 11 పరుగులు చేయగా.. మైకేల్ లూయిస్, అల్జారీ జోసఫ్ తలో 4 పరుగులు చేశారు.ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 225 పరుగులు చేసింది. కామెరాన్ గ్రీన్ 46, స్టీవ్ స్మిత్ 48 పరుగులు మాత్రమే రాణించారు. విండీస్ తరుపున షమర్ జోసెఫ్ 4 వికెట్లు పడగొట్టగా.. జాడెన్ సీల్స్, జస్టిన్ గ్రీవ్స్ తలో మూడు వికెట్లు తీశారు. అనంతరం వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులకు ఆలౌట్ అయింది. జాన్ కాంప్‌బెల్ అత్యధికంగా 36 పరుగులు చేయగా.. షాయ్ హోప్ 23 పరుగులు చేశాడు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ మూడు వికెట్లు, జోష్ హేజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్‌కు తలో వికెట్ దక్కింది. ఆసీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 82 పరుగుల ఆధిక్యం లభించింది.అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా.. 121 పరుగులకు ఆలౌట్ అయింది. కామెరాన్ గ్రీన్ అత్యధికంగా 42 పరుగులు చేయగా.. మిగిలిన బ్యాట్స్‌మెన్ విఫలమయ్యారు. వెస్టిండీస్ జట్టు తరఫున అల్జారి జోసెఫ్ ఐదు వికెట్లు తీయగా.. షమర్ జోసెఫ్ నాలుగు వికెట్లు పడగొట్టారు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్.. 14.3 ఓవర్లలో 27 పరుగులకే కుప్పకూలింది. 10 మంది బ్యాట్స్‌మెన్ రెండెంకెల స్కోరును దాటలేకపోయారు. స్టార్క్ 9 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీయగా.. బోలాండ్ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. 14వ ఓవర్‌లో వరుసగా మూడు వికెట్లు తీసి.. ఆసీస్ తరుపున టెస్ట్‌ల్లో హ్యాట్రిక్ సాధించిన పదో బౌలర్‌గా నిలిచాడు.స్టార్క్ కేవలం 15 బంతుల్లోనే 5 వికెట్లు పడగొట్టాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా ఐదు వికెట్ల తీసిన బౌలర్‌గా నిలిచాడు. తన మొదటి ఓవర్ మొదటి బంతికే వికెట్ల వేట మొదలు పెట్టిన స్టార్క్.. వరుసగా బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్‌కు పంపించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన ఎర్నీ టోషాక్ (1947లో భారత్‌పై), ఇంగ్లాండ్‌కు చెందిన స్టువర్ట్ బ్రాడ్ (2015లో ఆస్ట్రేలియాపై), ఆస్ట్రేలియాకు చెందిన స్కాట్ బోలాండ్ (2021లో ఇంగ్లాండ్‌పై) పేరిట ఉంది. వీరు ఒక్కొక్కరు 19 బంతుల్లో ఐదు వికెట్లు పడగొట్టారు. ఇప్పుడు స్టార్క్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. తన వందో టెస్ట్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు.

# ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం

**అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై**

**సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటన**




వెస్ట్ ఇండీస్ ఆల్ రౌండర్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ తర్వాత ఆట నుంచి తప్పుకోనున్నాడు. జులై 21 నుంచి వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఆండ్రీ రస్సెల్‌ను ఎంపిక చేశారు. అయితే అతను సిరీస్ మధ్యలోనే రిటైర్మెంట్ తీసుకుంటాడు.రస్సెల్ రెండో మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటాడు. సిరీస్‌లో రెండో మ్యాచ్ జులై 23న జమైకాలోని సబీనా పార్క్ కింగ్‌స్టన్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ రస్సెల్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది.37 ఏళ్ల ఆండ్రీ రస్సెల్ 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు, నవంబర్ 15న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తన తొలి, ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆరు నెలల తర్వాత 2011లో రస్సెల్ టీ20, వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు.ఆండ్రీ రస్సెల్ వన్డేల్లో 4, టీ20ల్లో 3 అర్ధ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతని అత్యుత్తమ స్కోరు 92 నాటౌటు, ఇది ఒక రికార్డు. రస్సెల్ ఇన్నింగ్స్ వన్డేలలో తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఏ ఆటగాడికైనా అత్యధిక స్కోరు ఇదే. .వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది, దీనికి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రస్సెల్ దానికంటే ముందే రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడు. అతను తన కెరీర్‌లో 2 సార్లు ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. వెస్టిండీస్ 2012, 2016లో టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది, రెండింటిలోనూ ఆండ్రీ రస్సెల్ కీలక పాత్ర పోషించాడు. 2016 సెమీ-ఫైనల్‌లో అతను టీమ్ ఇండియాపై 20 బంతుల్లో 43 పరుగులు చేశాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 4 ఓవర్లలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609